
A DYNAMIC FILM WEEKLY

# చిత్రాంజలి

శుక్రవారం 28 మార్చి 2025

వెల: రూ.40/-




2D ENTERTAINMENT
SURIYA
STONE BENCH FILMS
RETRO
A KARTHIK SUBBARAJ PADAM
A SANTHOSH NARAYANAN MUSICAL
LOVE-LAUGHTER-WAR
PRODUCED BY JYOTIKA - SURIYA
IN CINEMAS 01 MAY 2025
SAKTHI

A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి

సంపుటి: 25 - సంచిక: 14
28 మార్చి 2025
20 పేజీలు వెల: రూ.40/-

ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్

డిజైనర్
వాసు N.S. పంట

కార్యాలయం:
చిత్రాంజలి
# 3, ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాంప్లెక్స్, ఫిలింనగర్,
హైదరాబాద్- 500 096.
ఫోన్: 90596 48415

E-mail:
chitranjali2@gmail.com

### బ్లాక్ బస్టర్ మూవీస్‌తో ఇండియన్ సినిమా క్వీన్‌గా మారిన

# హీరోయిన్ రశ్మిక మందన్న



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలు సాధిస్తోంది. తన అందం, నటన, ఆకర్షణతో దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. మరో హీరోయిన్ కు లేనంత క్రేజ్ ను సొంతం చేసుకుంటోంది రశ్మిక. వెయ్యి కోట్ల రూపాయల సినిమాలను అలవోకగా అందుకుంటూ ఇండియన్ సినిమా క్వీన్ గా మారింది. రశ్మిక నటించిన పుష్ప, పుష్ప 2, యానిమల్ చిత్రాలు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాశాయి. లేటెస్ట్ గా ఛత్రపతి శంభాజీ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన ఛావా సినిమాలో యేసుబాయి పాత్రలో రశ్మిక నటన ప్రతి ఒక్కరినీ మెప్పించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 600 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను సాధించింది.

ఈ సక్సెస్ లు కొనసాగిస్తూ ప్రస్తుతం తన క్రేజీ లైనప్ కంటిన్యూ చేస్తోంది రశ్మిక. సల్మాన్ ఖాన్ సరసన సికిందర్, నాగార్జున, ధనుష్ హీరోలుగా దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న కుబేర సినిమాలతో పాటు ది గర్ల్ ఫ్రెండ్ మూవీలో నటిస్తోంది. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా రశ్మిక కెరీర్ లో మరో మైల్ స్టోన్ కాబోతోంది. బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ సరసన రశ్మిక నటిస్తున్న సికిందర్ సినిమా ఈద్ పండుగ రిలీజ్ కు రెడీ అవుతోంది.

### మంచు ఎంటర్ టైన్మెంట్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్

# దక్ష



పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, మంచు ఎంటర్ టైన్మెంట్,శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఆసక్తికరమైన మెడికల్-సైకలాజికల్ థ్రిల్లర్ "దక్ష" చిత్రంలో ఆయన ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు.

ఈ చిత్రంలో మంచు లక్ష్మీ ప్రసన్న, మార్కో స్టార్ సిద్ధిక్, సముద్రఖని, విశ్వంత్, చిత్రా శుక్లా, మహేష్, వీరేన్ తంబిదొరై తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

**బ్యానర్:** మంచు ఎంటర్ టైన్మెంట్,శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్
**నిర్మాతలు:** డాక్టర్ మోహన్‌బాబుగారు, మంచు లక్ష్మీ ప్రసన్నగారు
**దర్శకత్వం:** వంశీ కృష్ణ మల్లా, **సంగీతం:** అచ్చు రాజమని
**కెమెరా:** గోకుల్ భారతి, **కథ:** డైమాండ్ రత్న బాబు
**యాక్షన్:** డ్రాగన్ ప్రకాష్, **పి ఆర్ ఓ:** వీరబాబు

దక్ష చిత్రం ఈ వేసవిలో విడుదల కానుంది.

# జాక్-కొంచెం క్రాక్ సినిమాలో నవ్విస్తూనే బాధ్యతతో ఉండే పాత్రలో కనిపిస్తాను

### - హీరో సిద్ధు జొన్నలగడ్డ



**స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'జాక్ - కొంచెం క్రాక్'. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కిస్ అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ గురువారం రోజున విడుదల చేశారు.**



**పాటల రచయిత సనారె మాట్లాడుతూ** "శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో పాట రాయటం చాలా ఆనందంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ భాస్కర్ గారికి, మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలిగారికి, నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, పాటను పాడిన వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు" అన్నారు.

**మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ** "నాకు ఈ సినిమాలో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన బొమ్మరిల్లు భాస్కర్ గారికి థాంక్స్. ఇద్దరు సెల్ఫ్ మేడ్ స్టార్స్ తో ఈ సినిమాలో వర్క్ చేసే అవకాశం నాకు కలిగింది. నిర్మాతలు బాపినీడు, బివిఎస్ఎన్ ప్రసాద్ గారికి థాంక్స్" అన్నారు.

**నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ** "సిద్ధు యూత్‌లోనే కాదు.. అన్నీ ఏజ్‌ల వారికి స్టార్ బాయ్‌గా మారారు. 'జాక్' సినిమాను భాస్కర్ చాలా చక్కగా హ్యాండిల్ చేశాడు. గ్యారంటీగా మంచి సినిమా అవుతుందని భావిస్తున్నాను" అన్నారు.

**హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ** "ఇంత మంచి పాటను రాసిన సనారెకి థాంక్స్. యూత్‌కి కనెక్ట్ అయ్యేలా పాటను రాశా రు. ఇంత మంచి ట్యూన్ ను అందించిన సురేష్ గారికి. డైరెక్టర్ భాస్కర్ గారికి థాంక్స్. ఏప్రిల్ 10న మా జాక్ మూవీ థియేటర్స్ లోకి వస్తుంది. మీకు సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు.

**హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ** "మూవీకి 'జాక్ - కొంచెం క్రాక్' అనే టైటిల్ పెట్టటానికి కారణం.. రైమింగ్ తో పాటు హీరో క్యారక్టరైజేషన్. సినిమా చూస్తే అర్థమవుతుంది. ప్రతి మనిషి లైఫ్ లో ఓ గోల్ ఉంటుంది. అయితే ఏ పని చేస్తున్నామనే దాంతో పాటు ఆ పనిని మనం ఎలా చేస్తున్నామనేది కూడా చాలా ఇంపార్టెంట్. ఓ పనిని ఇలానే ఎందుకు చేయాలి.. మరోలా నేను చేస్తానని కొందరు అంటుంటారు. అలాంటి వాడిని చూస్తే మనం క్రాక్ అంటుంటాం. అందుకనే ఈ టైటిల్ పెట్టాం. హీరో క్యారెక్టరైజేషన్ గురించి భాస్కర్ గారు చెప్పగానే నచ్చి సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. నేను కూడా రైటర్‌ని కాబట్టి కొన్ని ఇన్‌పుట్స్ ఇచ్చాను.. దాన్ని భాస్కర్‌గారు ఆయన కథకు అనుగుణంగా డెవలప్ చేశారు. ప్రేక్షకులను నవ్విస్తూనే రెస్పాన్సిబుల్‌తో ఉండే పాత్రలో కనిపిస్తాను. ఏప్రిల్ 10న మూవీ రిలీజ్ అవుతుంది" అన్నారు.



# ఆదిత్య 369

## ఏప్రిల్ 11న గ్రాండ్ రీ రిలీజ్

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన సినిమా 'ఆదిత్య 369'. ప్రసిద్ధ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించగా, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మించిన చిత్రమిది. విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న గ్రాండ్ రీ రిలీజ్ చేస్తున్నారు.

**'ఆదిత్య 369' రీ రిలీజ్ సందర్భంగా శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ...** "ఈ చిత్రాన్ని 4kలో డిజిటలైజ్ చేశాం. సౌండ్ కూడా 5.1 క్వాలిటీలోకి కన్వర్ట్ చేశాం. ప్రసాద్స్ డిజిటల్ టీం ఆరు నెలల పాటు శ్రమించి చక్కటి అవుట్ పుట్ ఇచ్చారు. 34 ఏళ్ళ క్రితం జూలై 18, 1991న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల్లో ఇప్పటికీ ఎంతో క్రేజ్ ఉంది. రీ రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేయగానే ఎంతోమంది విడుదల తేదీకోసం ఆసక్తిని కనబరిచారు. అప్పట్లో ఇది చాలా అడ్వాన్స్ సినిమా. ఇప్పటి ట్రెండ్‌కి కూడా కనెక్ట్ అయ్యే సినిమా. 'ఆదిత్య 369' చిత్రాన్ని నేను నిర్మించడానికి నాకెంతో సహకరించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారికి జీవితాంతం రుణపడి వుంటాను. ఇంత గొప్ప ప్రాజెక్టు నాకు ఇచ్చి నిర్మాతగా నన్ను ఎన్నో మెట్లు ఎక్కించిన నందమూరి బాలకృష్ణ గారికి, సింగీతం శ్రీనివాసరావు గారికి ఇలా రీ రిలీజ్ చేస్తున్నామని చెబితే చాలా ఎగ్జైట్ అయ్యారు. అప్పట్లో నేను కొత్త నిర్మాత అయినా సరే నన్ను నమ్మి ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన బాలయ్య బాబుగారికి సదా కృతజ్ఞుడిని. శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణకుమార్‌గా... రెండు పాత్రల్లోనూ ఆయన అద్భుతమైన నటన కనబరిచారు. సినిమాలో చాలా అందంగా కనపడతారు. ఆయన నటనలో రాజసం ఉట్టిపడుతుంది. కథకుడిగా, దర్శకుడిగా సింగీతం శ్రీనివాసరావుగారు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిత్రమిది. ఇటువంటి కథా ఆలోచన ఆయనకు రావడమే కాదు, తెలుగు తెరపై అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ నభూతో నభవిష్యత్ అనే రీతిలో ఈ సినిమాని తీర్చిదిద్దారు. అప్పట్లో ఈ సినిమా విడుదల సమయంలో నేను ఎంత ఎగ్జైట్ అయ్యానో, ఇప్పుడు రీ రిలీజ్ సమయంలోనూ అంతే ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. ఇళయరాజాగారి సంగీతం, జంధ్యాల గారి మాటలు, ముగ్గురు సినిమాటోగ్రాఫర్లు పీసీ శ్రీరామ్ - వీఎస్ ఆర్ స్వామి - కబీర్ లాల్ ఛాయాగ్రహణం ఈ సినిమాని ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేశాయి. బాలీవుడ్ టాప్ విలన్ అమ్రిష్ పురి, ఫేమస్ నటుడు టినూ ఆనంద్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఈ సినిమాలో ఇంకా చాలా హైలైట్స్ వున్నాయి. టీవీల్లోనూ, యూట్యూబ్‌లోనూ 'ఆదిత్య 369' చిత్రాన్ని ఎన్నిసార్లు చూసినా సరే, వెండితెరపై చూస్తే వచ్చే అనుభూతి వేరు... మ్యాజిక్ వేరు. దీనికి తోడు ఇప్పుడు డిజిటల్‌గా చేసిన సాంకేతిక హంగులు మా 'ఆదిత్య 369' సినిమాని మరింత అద్భుతంగా మార్చాయి. మా చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 11న గ్రాండ్ రీ రిలీజ్ చేస్తున్నాం. నందమూరి అభిమానులకు మాత్రమేకాదు, తెలుగు ప్రేక్షకులకు ఇదొక గొప్ప కానుక. మా సంస్థ శ్రీదేవి మూవీస్ పేరును చరిత్రలో నిలిచిపోయేలా చేసిన చిత్రం ఇది. వరుస విజయాలతో ఈ జనరేషన్ ప్రేక్షకులను కూడా ఉర్రూతలూగిస్తున్న బాలయ్య బాబు ప్రభంజనానికి 'ఆదిత్య 369' ఒక తీయటి కొనసాగింపుగా నిలుస్తుంది. ఈ సినిమా మరోసారి ప్రేక్షాదరణ పొంది బాలయ్య బాబు హిట్ హిస్టరీని రిపీట్ చేస్తుందన్న నమ్మకం వుంది" అని అన్నారు.

# అర్జున్ S/O వైజయంతి

## 20 ఏళ్ల గుర్తుండిపోయే సినిమా అవుతుంది

### - టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నందమూరి కళ్యాణ్ రామ్

**నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ లుక్ పోస్టర్, ప్రీ-టీజర్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయశాంతి ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన 'అర్జున్ S/O వైజయంతి'ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా సునీల్ బలుసు నిర్మించారు.ఈ చిత్ర టీజర్‌ని మేకర్స్ లాంచ్ చేశారు.**

**టీజర్ లాంచ్ ఈవెంట్‌లో లేడి సూపర్‌స్టార్ విజయశాంతి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈ టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఈ కథ నాకు చాలా నచ్చింది. కళ్యాణ్ రామ్ నిజంగానే రాముడు లాంటి బాలుడు. తనకి చాలా మంచి మనసుంది. చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. ఎక్కడా ఇబ్బంది కలిగించకుండా సినిమా త్రూ అవుట్ కేర్ తీసుకున్నారు. ఈ సినిమాతో నాకు బాబుకి చాలా చక్కటి బాండ్ ఏర్పడింది. సరిలేరు నీకెవ్వరు తర్వాత ఒక యాక్షన్ సినిమా చేయమని చాలామంది కోరారు. ఈ సినిమాలో అలాంటి యాక్షన్ కుదిరింది. నా అభిమానులకి ఈ సినిమాతో ఫుల్ మీల్స్ దొరుకుతుందని భావిస్తున్నాను. చాలా రోజుల తర్వాత యాక్షన్ చేశాను. నేను యాక్షన్ ఎలా చేస్తానో అని యూనిట్ లో కొంత టెన్షన్ పడ్డారు. అయితే యాక్షన్ చెప్పిన వెంటనే అలా నేచురల్ గా చేసేసాను . నిజంగా ఇప్పుడు నేను చేయగలుగుతానని వాళు ఎక్స్పెక్ట్ చేయలేదు. అయితే ఎప్పుడూ విజయశాంతినే. అదే పౌరుషం అదే రోషం. తగ్గేదేలే. ఎంత ఏజైనా ఇలానే స్ట్రాంగ్ గా ఉంటాను. క్రమశిక్షణగా ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. నిర్మాతలు ఖర్చుకి వెనకాడకుండా ఈ ఎంత కావాలంటే అంత పెట్టారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. డైరెక్టర్ గారు కొత్త డైరెక్టర్ లా అనిపించలేదు. చాలా కూల్ గా ఉన్నారు. ఈ సినిమా తర్వాత టాప్ డైరెక్టర్ అవుతారు. కళ్యాణ్ రామ్ కి సినిమా అంటే చాలా ఫ్యాషన్. రామారావు గారు నేర్పించిన డెడికేషన్ సిన్సియారిటీ ఇది. ఈ జనరేషన్ లో కూడా బాబు ఇలా ఉండడం నాకే షాక్ అనిపించింది. బాబు ఎప్పుడు ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో ఆయన పర్ఫార్మెన్స్ ముఖ్యంగా క్లైమాక్స్ చూసి షాక్ అయిపోతారు. మామూలుగా ఉండదు. ఈ సినిమాని చాలా పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను. త్వరలోనే సినిమా రిలీజ్ కాబోతుంది. డెఫినెట్ మీకు నచ్చుతుంది. సినిమాని పెద్ద బ్లాక్ బస్టర్ చేయండి'అన్నారు

**హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ..** తెలుగు ప్రేక్షకులకు, నందమూరి అభిమానులకు నా హృదయపూర్వక నమస్కారాలు. అమ్మ (విజయశాంతి) చేసిన కర్తవ్యం సినిమాని ఎవరు మర్చిపోలేం.ఈ సినిమా కథని డైరెక్టర్ ప్రదీప్ చెప్తుంటే కర్తవ్యం సినిమాలో వైజయంతి క్యారెక్టర్ కి కొడుకు పుడితే ఎలాంటి ఇన్సిడెంట్స్ జరుగుతాయి అనేది ఈ కథ అన్నారు. అయితే అమ్మ ఒప్పుకుంటేనా ఈ సినిమా చేద్దామని అన్నాను. ఈ సినిమా మెయిన్ పిల్లర్ అమ్మ. ఈ వయసులో కూడా అమ్మ ఎలాంటి డూప్ లేకుండా అద్భుతమైనటువంటి స్టన్స్ చేశారు. పృథ్వీ గారు చాలా అద్భుతమైనటువంటి క్యారెక్టర్ చేశారు. యానిమల్ సినిమా ఎంత పేరు తీసుకొచ్చిందో, తెలుగులో ఈ సినిమా అంతా గుర్తింపు తెస్తుందని ఆయన మొదటి రోజు నుంచి చెప్పారు. ఈ సినిమాకి ఆయనే డబ్బింగ్ చెప్పారు. మా ప్రొడ్యూసర్స్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వలేదు. సినిమా పాజిటివ్ యాటిట్యూడ్ తో చేయడం జరిగింది. అతడు ఒక్కడే సినిమా ఎప్పటికీ గుర్తుంది. ఈ సినిమా కూడా మరో 20 ఏళ్ల పాటు గుర్తుండిపోతుంది. ప్రదీప్ ఈ సినిమాతో చాలా పెద్ద కమర్షియల్ డైరెక్టర్ కాబోతున్నాడు. ఒక అమ్మ ప్రాణాన్ని పణంగా పెట్టి ఒక బిడ్డకి జన్మనిస్తుంది. అలాంటి స్త్రీమూర్తులని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యత కోసం మనం ఎంత త్యాగం చేసిన సరిపోదు. అదే అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ కథలో చాలా సిన్సియారిటీ ఉంది. చాలా ఎమోషన్ ఉంది. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అమ్మతో వర్క్ చేయడం మర్చిపోలేను. ఇది వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఒక తల్లి బిడ్డ మధ్య ఎంత సిన్సియర్ ఎమోషన్ ఉంటుందో ఈ సినిమా కూడా అంతే నిజాయితీగా ఉంటుంది'అన్నారు

**యాక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ..** నేను ఇండస్ట్రీలో చాలా స్ట్రగుల్ అయ్యాను. ఇప్పుడిప్పుడే మంచి టైం వచ్చింది. యానిమల్ తర్వాత లైఫ్ మారింది. ఇప్పటివరకు దాదాపుగా 300 సినిమాలు చేశాను. ఎన్నో వెరైటీ క్యారెక్టర్స్ చేశాను. నా కెరియర్లో ఇప్పటి వరకు ద బెస్ట్ మోస్ట్, డిఫికల్ట్ రోల్ అంటే ఈ సినిమాలోనిదే. సినిమాని చాలా పాషన్‌తో చేశాం. సినిమా డూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు

**డైరెక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం .ఈ కథ కళ్యాణ్‌రామ్‌గారికి చెప్పినప్పుడు కథ బాగుంది మేడం (విజయశాంతి)గారు ఒప్పుకుంటేనే చేద్దామని అన్నారు. మేడంగారు యాక్సెప్ట్ చేయడంతో ఈ ప్రాజెక్టు ముందుకెళ్ళింది. కళ్యాణ్ గారికి, మేడమ్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మా ప్రొడ్యూసర్స్ చాలా సపోర్ట్ చేశారు. మా డైరెక్షన్ టీం కి థాంక్యూ అందరూ చాలా సపోర్ట్ చేశారు. మా ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మగారు, మ్యూజిక్ అజినీష్ గారు, డిఓపి రాంప్రసాద్ గారు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు.

**ప్రొడ్యూసర్ సునీల్ బలుసు మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. ఈ సినిమాని మేడం గారు ఒప్పుకోవడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాకి మేడం గారు బ్యాక్ బోన్. మేడం గారు లేకపోతే ఈ ఫిలిం ఈ స్కేల్లో అయ్యేది కాదు. కళ్యాణ్ రామ్ గారు మాకు ఫ్యామిలీ. లీడర్ లా ముందుకు తీసుకెళ్ళారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది'అన్నారు

**రైటర్ శ్రీకాంత్ విస్సా మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. ఈ సినిమా రిలీజ్ తర్వాత బాక్స్ ఆఫీస్ ని అర్జున్ విశ్వనాథ్ కంటి సైగలు శాసిస్తాయి. ఈ సినిమాకు పని చేసే అవకాశం ఇచ్చిన కళ్యాణ్ రామ్ గారికి థాంక్ యూ. డైరెక్టర్ ప్రదీప్, ప్రొడ్యూసర్స్ అశోక్ గారు సునీల్ గారికి టెక్నీషియన్స్ అందరికీ కృతజ్ఞతలు. విజయశాంతి గారి సినిమాకి వర్క్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఈ సినిమాకి డ్రైవింగ్ ఫోర్స్ మా హీరో కళ్యాణ్ రామ్ గారు. ఆయన కమిట్మెంట్మెంట్ మా అందరినీ ముందుకు నడిపించారు. అందరికీ థాంక్యు' అన్నారు.





# అల్లరి నరేష్ 12A రైల్వే కాలనీ స్పైన్ చిల్లింగ్ టైటిల్ టీజర్ రిలీజ్

అల్లరి నరేష్ బోల్డ్ అండ్ యూనిక్ ప్రాజెక్ట్స్‌తో అలరిస్తున్నారు. తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ మరొక ఎక్సయిటింగ్ డిఫరెంట్ మూవీ అవుతుందని హామీ ఇస్తుంది. పొలిమేర, పొలిమేర 2 చిత్రాలతో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్, ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌కు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించడంతో పాటు షోరన్నర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ నాని కాసరగడ్డ దర్శకత్వంతో పాటు ఎడిటింగ్ ని నిర్వహిస్తారు.

ఈరోజుఈ సినిమా టైటిల్‌ను ఒక స్పైన్ చిల్లింగ్ టీజర్ ద్వారా రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి 12A రైల్వే కాలనీ అని ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు, టీజర్ సినిమా కథను గ్లింప్స్ లా ప్రజెంట్ చేసింది. అల్లరి నరేష్ ఒక కిటికీ దగ్గర నిలబడి, ఆలోచనలో, ధ్యాన ముద్రలో కనిపించడంతో టీజర్ బిగిన్ అవుతుంది. వైవా హర్ష వాయిస్ ఓవర్‌లో కొంతమందికి మాత్రమే ఆత్మలు ఎందుకు కనిపిస్తాయో, రాబోయే అతీంద్రియ అంశాలను ఎందుకు సూచిస్తుందో ప్రశ్నిస్తుంది.

టీజర్ వింతైన, కలవరపెట్టే సంఘటనలు ఎక్సయిటింగ్‌గా వున్నాయి, ప్రతి పాత్ర కూడా అనుమానాస్పదంగా వుంది. అల్లరి నరేష్ పాత్ర ఒకరిని షూట్ చేసి నవ్వడం ప్రేక్షకులను ఆ పాత్ర గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తిని కలిగించేలా వుంది.

అల్లరి నరేష్ డిఫరెంట్ షేడ్స్‌తో మరో ఆసక్తికరమైన పాత్రను పోషించగా, పొలిమేరా సిరీస్ ఫేమ్ డాక్టర్ కామాక్షి భాస్కర్ల కథానాయికగా నటించారు. సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.

సినిమాటోగ్రాఫర్ కుశేందర్ రమేష్ రెడ్డి, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో క్వాలిటీ వర్క్ టైటిల్ టీజర్‌లో స్ట్రాంగ్ ఇంపాక్ట్ ని క్రియేట్ చేశాయి.

ఈ సమ్మర్ లో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

**తారాగణం:** అల్లరి నరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి

# చియాన్ విక్రమ్ వీర ధీర సూర టీజర్ రిలీజ్



చియాన్ విక్రమ్, సేతుపతి, చిత్తా సినిమాలతో పాపులరైన దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్‌తో కలిసి హెచ్.ఆర్. పిక్చర్స్, రియా శిబు నిర్మించిన వీర ధీర సూర అనే రెండు భాగాల యాక్షన్, ఫ్యామిలీ డ్రామా కోసం చేతులు కలిపారు. ఇంట్రస్టింగ్‌గా ఈ చిత్రం యొక్క రెండవ భాగం మొదట మార్చి 27న విడుదల కానుంది. ఎన్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్‌ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగుతుంది. విక్రమ్ తన భార్య (దుషార విజయన్) కుమార్తెతో హార్ట్ ఫుల్ మూమెంట్స్ పంచుకునే ఫ్యామిలీగా ప్రజెంట్ చేస్తూ టీజర్ బిగిన్ అవుతుంది. ఒక క్రైమ్ లోకల్ ఫెస్టివల్‌కు అంతరాయం కలిగించినప్పుడు ప్రశాంతత చెదిరిపోతుంది. విక్రమ్‌ను ప్రతీకారం తీర్చుకునేలా చేస్తుంది. ఈ టీజర్ విక్రమ్ గతాన్ని కూడా పరిచయం చేస్తుంది. ఇందులో SJ సూర్యను మానిప్యులేటివ్ పోలీస్ పాత్రలో, సూరజ్ వెంజరమూడును టెర్రిఫిక్ గ్యాంగ్‌స్టర్‌గా ప్రజెంట్ చేశారు. విక్రమ్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఫ్యామిలీ మ్యాన్‌గా, రివెంజ్ తీర్చుకునే ఇంటెన్స్ పర్సన్‌గా రెండు కోణాల్లో ఆదరగొట్టారు. SJ సూర్య, సూరజ్ వెంజరమూడు పెర్ఫార్మెన్స్ కట్టుకున్నాయి.

S.U. అరుణ్ కుమార్ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు, థ్రిల్లింగ్ యాక్షన్, ఇంటెన్స్ డ్రామా బ్లెండ్ చేశారు. తేని ఈశ్వర్ ISC సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలుస్తుంది, ప్రతి ఫ్రేమ్ ఎక్సయిటింగ్ గా వుంది. G.V. ప్రకాష్ కుమార్ మ్యూజిక్ విజువల్స్ ని మరింత ఎలివేట్ చేసింది. టీజర్ నిస్సందేహంగా 'వీర ధీర సూర' కోసం భారీ అంచనాలను రేకెత్తించింది.

# అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

## ఏప్రిల్ 11న రిలీజ్

30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమాతో అలరించిన హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' తో వస్తున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది.

మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ఈ సినిమా వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లో ఒకటిగా ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలో సినిమా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ప్రదీప్, దీపిక పిల్లిని ఒక రౌడీ గ్యాంగ్ వెంబడిస్తున్నట్లు కనిపిస్తోంది.

ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్ కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. విడుదల తేదీని అనౌన్స్ చేయడంతో, ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరు పెంచనున్నారు మేకర్స్.



# మాతృ చిత్ర పాటలకు రచయిత చంద్రబోస్ ప్రశంసలు !

మదర్ సెంటిమెంట్‌తో వచ్చిన చిత్రాలన్నీ ఇంతవరకు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. మాతృ దేవో భవ నుంచి బిచ్చగాడు వరకు ఎన్నెన్నో కల్ట్ క్లాసిక్‌గా నిలిచాయి. ఇప్పుడు ఇదే మదర్ సెంటిమెంట్‌తో ఓ చిత్రం రాబోతోంది. శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్ మీద శ్రీ పద్మ సమర్పణలో బి.శివప్రసాద్ నిర్మించిన చిత్రం 'మాతృ'. శ్రీరామ్, నందినీ రాయ్, సుగి విజయ్, రూపాలి భూషణ్ వంటి వారు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి జాన్ జక్కీ దర్శకత్వం వహించారు.

ఈ మూవీ షూటింగ్ పూర్తి అయింది. త్వరలోనే విడుదల చేసేందుకు చిత్రయూనిట్ సిద్దమైంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్ లో జోరు పెంచేశారు. మాతృ టైటిల్‌కు తగ్గట్టుగా సాగే ఓ మదర్ సెంటిమెంట్ తో ఎమోషనల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. అపరంజి బొమ్మ.. మా అమ్మ అంటూ సాగే ఈ పాటను దినేశ్ రుద్ర ఆలపించగా.. నిర్మాత బి.శివ ప్రసాద్ సాహిత్యం అందించడం విశేషం. శేఖర్ చంద్ర బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉంది.

**ఈ సందర్భంగా రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ..**"మంచి కాన్సెప్ట్ తో వస్తోన్న మాతృ సినిమా విజయం సాధించాలి, పాటలు అన్ని బాగున్నాయి, సంగీతం, సాహిత్యం చక్కగా కుదిరాయి. చిత్ర యూనిట్ సభ్యులందరికి బెస్ట్ విషెస్ తెలుపుతున్నాను" అన్నారు మాతృ సినిమా నుండి 'చూస్తున్నావేమో'... ఏదేదో చెయ్యమంటోంది... మల్లెపూల వాసనె... సాంగ్స్ కూడా మంచి ఆదరన లభించాయి. అన్ని డిఫరెంట్ జానర్స్‌లో వేటికదే ఆకట్టుకుంటోంది. శేఖర్ చంద్ర సంగీతం ఈ సినిమాకు అదనపు ఆకర్షణ కానుంది. ఈ చిత్రానికి రాహుల్ శ్రీ వాత్సవ్ కెమెరామెన్. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.



# నా 25 ఏళ్ల కల 'కోర్ట్' సినిమాలో చేసిన మంగపతి క్యారెక్టర్‌తో తీరింది - యాక్టర్ శివాజీ



**నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ 'కోర్ట్' - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ప్రిమియర్స్ కి ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్రంలో మంగపతి పాత్ర పోషించిన యాక్టర్ శివాజీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**

**శివాజీ గారు సినిమాకి, మీరు చేసిన మంగపతి క్యారెక్టర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.. ముందుగా కంగ్రాట్స్..**

థాంక్ యూ అండి

**దాదాపు 12 ఏళ్ల తర్వాత మంగపతి లాంటి పవర్ ఫుల్ పాత్రతో రావడం ఎలా అనిపించింది ?**

నా ఫ్యామిలీ, పిల్లలు నన్ను మళ్ళీ యాక్ట్ చేయమని కోరేవారు. నాకూ చేయాలని వుండేది కానీ నేను ఎవరినీ అడగలేను. ఈటీవీ బాపినీడు గారిని కలిసి విషయం చెప్పాను. ముందుగా ప్రొడక్షన్ చేద్దామని అనుకున్నాం. అయితే ఆయన యాక్ట్ చేయమని చెప్పారు. అలా 90s వెబ్ సిరీస్ ఓకే చేశాను. అది చేస్తున్నప్పుడు బిగ్ బాస్ ఆఫర్ వచ్చింది. నేను ఏంటో తెలియజేసే వేదిక అది. నేచర్ ఈ అవకాశం పంపించిందనుకుని వెళ్లాను. ఆ షోతో అసలు శివాజీ ఏమిటో ప్రపంచానికి తెలిసింది. అదే సమయంలో వెబ్ సిరీస్ కూడా పెద్ద హిట్ అయ్యింది. దాని తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి. దాదాపు ఎనభై కథలు విన్నాను. చాలా వరకూ ఫాదర్ రోల్స్ వున్నాయి అందులో. చాలా వరకూ రిజెక్ట్ చేశాను. కోర్ట్ లో చేసిన మంగపతి క్యారెక్టర్ నా 25 ఏళ్ల కల. నానిగారి ద్వారా ఈ అవకాశం రావడం చాలా ఆనందంగా వుంది.

**మంగపతి పాత్రని ఎంచుకున్న తర్వాత ఎలాంటి సవాళ్ళు ఎదురుకున్నారు?**

ఏం చూసి ఈ క్యారెక్టర్ కి నన్ను సెలెక్ట్ చేసుకున్నారని డైరెక్టర్ గారిని అడిగాను. పగలంతా స్క్రిప్ట్ రాసుకొని నైట్ టీవీ ముందు కూర్చుంటే మీరు కనిపించేవారు. ఆ పాత్రకి పర్ఫెక్ట్ గా యాప్ట్ ని సెలెక్ట్ చేసుకున్న అని చెప్పాడు. నా కోసం ఇలాంటి క్యారెక్టర్ పుట్టిందని భావిస్తున్నాను. డైరెక్టర్ రియల్ లైఫ్ నుంచి ఈ క్యారెక్టర్ తీసుకున్నాడని భావిస్తు న్నాను. నా పాత్రకి సంబంధించిన ప్రతిది డైరెక్టర్ క్రెడిట్. నేను ఇది చేయగలనని ప్రూవ్ చేసుకునే అవకాశం ఇచ్చాడు. నా క్యారెక్టర్ ని డైరెక్టర్ నెక్స్ట్ లెవల్ లో రాసుకున్నాడు. ఇందులో ప్రతి పాత్రని శిల్పం చెక్కినట్లుగా చెక్కాడు. ఎస్వీ రంగారావు గారు గుమ్మడి గారు జగ్గయ్య గారు రాజనాల గారు మరపురాని పాత్రలు చేశారు. అలాంటి పాత్రలు చేయాలని నాకు వుండేది. హీరోగా స్టిక్ అవ్వాలనే ఆలోచన నాకూ ఎప్పుడూ లేదు. జల్సా, ఒట్టేసి చెబుతున్నా, మనసుంటే చాలు లాంటి సినిమాల్లో చేసిన పాత్రలు అలా చేసినవే.

**రీఎంట్రీలో 90sలో పాజిటివ్, కోర్ట్ లో మంగపతి నెగిటివ్ క్యారెక్టర్ చేశారు కదా .. ఇందులో మీకు నచ్చిన పాత్ర?**

మంగపతి. ఈ పాత్రలో సహజమైన ఎమోషన్ వుంది. ప్రతి కుటుంబంలో అలాంటి ప్రొటెక్టివ్ నేచర్ వున్న పర్సన్ వుంటారు. అలాంటి ఇన్సిడెంట్ జరిగినప్పుడు అలానే బిహేవ్ చేస్తాడు. మంగపతి క్యారెక్టర్ కి వచ్చిన రెస్పాన్స్ చాలా సంతోషాన్ని ఇచ్చింది. యానిమల్ లో బాబీ డియోల్ కంటే బాగా చేశాడని ఒకరు రివ్యూ రాశారు. ఆ మాట విన్నప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. ఈ సందర్భంగా నా పిల్లలకు, భార్యకు థాంక్స్ చెబుతున్నాను. వాళ్ళు అడిగితే మళ్ళీ చేశాను. అలాగే ఈటీవీ బాపినీడు గారికి, డైరెక్టర్ జగదీశ్ కి, ప్రొడ్యూసర్ నానిగారి ధన్యవాదాలు.

**నాని గారితో మీ బాండింగ్ గురించి ?**

నానిగారు యాక్టర్ గా ప్రూవ్ చేసుకున్నా రు. నిర్మాతగా ఆయనపై చాలా గౌరవం వుంది. కొత్త వారిని ప్రోత్సాహించడంలో గొప్ప చొరవ చూపిస్తున్నారు. సూపర్ గుడ్ ఫిలిమ్స్, సురేష్ ప్రొడక్షన్, ఉషాకిరణ్ లాంటి బ్యానర్ వాల్ పోస్టర్ సినిమా అవుతుంది.కొత్తవారు చేసిన సినిమాకి తన సినిమాని పణంగా పెట్టి ఛాలెంజ్ విసరడం మామూలు విషయం కాదు. అది సినిమాపై ఆయనకి వున్న నమ్మకం. నాని గారి బ్యానర్ లో ఈ సినిమా చేయడం నా అదృష్టం.దీప్తి గారు చాలా సపోర్ట్ చేశారు. తను షూటింగ్ దగ్గరే వుండేవారు. ప్రొడక్షన్ కి కావాల్సిన ప్రతిదీ సమకూర్చేవారు.

**మంగపతి తరహాలో మరో పాత్ర ఏదైనా విన్నారా ?**

మెడికల్ షాప్ మూర్తి అనే ఓ క్యారెక్టర్ విన్నాను. త్వరలోనే వాళ్ళు అనౌన్స్ చేస్తారు.

**సినిమాలకి దూరమావ్వడం రిగ్రెట్‌గా ఫీలయ్యారా?**

లేదండీ. నేను ప్రజల కోసం నిలబడ్డాను. ప్రాంతం కోసం, బావితరాల కోసం పోరాటం చేశాను. ఇందులో ఎలాంటి రిగ్రెట్ లేదు. ఎప్పటికీ ప్రజల తరపున వుంటాను.

**నెక్స్ట్ చేస్తున్న ప్రాజెక్ట్స్ ?**

లయ, నేను కలిసి ఓ సినిమా, అలాగే దండోరా అనే సినిమా చేస్తున్నాను. 90sకి సీక్వెల్ వుంటుంది.

# ఎవడే సుబ్రహ్మణ్యం ఇప్పటికీ రెలెవెంట్ మూవీ

**'ఎవడే సుబ్రహ్మణ్యం ఒక లవ్ ఎటాచ్మెంట్ వున్న అరుదైన సినిమా. పదేళ్లకు ముందు ఎంత రెలెవెంట్‌గా ఉండేదో ఇప్పటికీ సినిమా అంతే రెలెవెంట్‌గా ఉంటుందని భావిస్తున్నాను. సినిమాకి ఇప్పుడు ఇంకా ఇంపార్టెన్స్ పెరిగింది. రీరిలీజ్ లో సినిమాని ఎంతమంది చూస్తారో అందులో టెన్ పెర్సెంట్ ఆడియన్స్ బెటర్‌గా ఫీల్ అయితే, ఒక చిన్న పాజిటివిటీ సినిమా వాళ్లకి ఇస్తే థట్స్ గ్రేట్'అన్నారు విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్. నేచురల్ స్టార్ నాని హీరోగా, విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఎవడే సుబ్రహ్మణ్యం'. విజయ్ దేవర కొండ, మాళవిక నాయర్, రీతు వర్మ కీలక పాత్రల పోషించారు. స్వప్న సినిమా బ్యానర్ పై స్వప్న దత్, ప్రియాంక దత్ నిర్మించిన ఈ సినిమా పదేళ్ళు పూర్తి చేసుకుంది. ఎవడే సుబ్రహ్మణ్యం 10 ఇయర్స్ సెలబ్రేషన్స్‌లో భాగంగా మార్చి 21న సినిమాని గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**



**ప్రెస్ మీట్ లో విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. చాలా పెద్ద సినిమాలు, బ్లాక్ బస్టర్లు రావచ్చు. కానీ కొన్ని సినిమాలు తోనే ఒక లవ్, అటాచ్మెంట్ ఉంటుంది. తెలుగు ఫిలిం హిస్టరీలో నాకు ఒక మూడు, నాలుగు సినిమాలు అలా ఉంటాయి. ఎవరైనా ఫ్యాన్స్ కనిపించినప్పుడు, సినిమా గురించి మాట్లాడినప్పుడు అలాంటి లవ్ అటాచ్మెంట్ ఉన్న సినిమా 'ఎవడే సుబ్రహ్మణ్యం' అనిపిస్తుంది. పదేళ్ళ క్రితం ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు అదొక చిన్న రిలీజ్ అనే చెప్పాలి. అందరం కొత్త వాళ్ళం. నా ఫస్ట్ ఫిల్మ్. స్వప్న, ప్రియాంక కూడా అప్పుడప్పుడే వచ్చారు. నాని ఇంత మ్యాసీవ్ అవ్వలేదు. ఈ సందర్భంగా నిర్వహించిన క్యూ అండ్ ఏ సెషన్ లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు నాగ్ అశ్విన్ సమాధానాలు ఇచ్చారు.

**అప్పటికి ఇప్పటికీ ఈ సినిమా మీద మీకున్న లవ్ ఏమిటి ? ఇపుడు సినిమా చూసినప్పుడు ఏం అనిపిస్తుంది ?**

ఫస్ట్ మూవీ మన ఫస్ట్ చైల్డ్ లాంటిది. మరీ ఎక్కువగా ఆలోచించడం ఉండదు. ఇమ్మెచ్యూర్ గా వున్నప్పుడు ఒక మ్యాజిక్ జరుగుతుంది. అది ఇంకా సినిమాలో కనిపిస్తుంది.

**ఎవడే అన్ని నేచురల్ లొకేషన్స్ లో చేశారు కానీ మిగతా రెండు సినిమాలు ఎక్కువగా సెట్స్ లో చేయడానికి కారణం ?**

ఏదైనా కథ ప్రకారం ఉంటుంది.

**కల్కి2 సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది?**

ప్రిపరేషన్ జరుగుతుంది. ఇయర్ ఎండింగ్‌లో ఉండొచ్చు.

**ఈ పదేళ్లలో మూడు సినిమాలే తీయడానికి కారణం?**

ఏదైనా ప్రాజెక్ట్ బట్టి వుంటుంది. కల్కి లాంటి సినిమాని రెండేళ్ళు తీశాం. దాన్ని స్కేలు స్టార్ కాస్ట్ వాళ్ళ డేట్స్ సిజీ వర్క్.. వీటన్నిటికీ చాలా టైం కావాలి.



**మీ ఫస్ట్ సినిమాకి కమర్షియల్ ఎలిమెంట్స్ చూడకుండా 'ఎవడే' కథని ఎంచుకోవడానికి కారణం ?**

నిజానికి ఒక రెండు కమర్షియల్ అనుకునే కథలు రాశాను. వైజయంతికి కూడా చెప్పాను. కానీ అవి టేక్ ఆఫ్ కాలేదు. అలాంటి సమయంలో ఒక చిన్న ఇండిపెండెంట్ ఫిలిం చేద్దామని ఎవడే ఆలోచన రాయడం మొదలుపెట్టాను. నిజానికి ఈ సినిమాని ఎవరు ప్రొడ్యూస్ చేస్తారని అనుకోలేదు.

**ఈ పదేళ్లలో కెరీర్ పరంగా హ్యాపీగా ఉన్నారా?**

చాలా హ్యాపీగా ఉన్నాను. చేసే ప్రతి సినిమా మరొకరు చేయలేని కాన్సెప్ట్ తోనే వెళుతున్నాను. అవన్నీ కూడా సక్సెస్ఫుల్ సినిమాలు అవుతున్నందుకు చాలా హ్యాపీగా ఉంది.

**ఎవడే సుబ్రహ్మణ్యం కి సీక్వెల్ ఉంటుందా ?**

ఎవడే సుబ్రహ్మణ్యం కు సీక్వెల్ చేయలేం. ఇంటర్వెల్ లో ఏం జరుగుతుందో మీ అందరికీ తెలుసు. దీనికి ప్రీక్వెల్ రాయొచ్చు.

**మీ సెకండ్, థర్డ్ సినిమాలో విజయ్ దేవరకొండ కనిపించారు. నానితో మళ్ళీ ఎప్పుడు చేస్తున్నారు?**

చేయాలని అనుకున్నాం. వర్క్ అవుట్ కాలేదు. డెఫినెట్‌గా వర్క్ అవుట్ చేస్తాం.

**రిషి, సుబ్బు ఈ రెండిట్లో మీకు బాగా దగ్గరైన పాత్ర ఏంటి ?**

ప్రతి మనిషిలో రిషి, సుబ్బు రెండు కోణాలు ఉంటాయి. నేను కొన్నాళ్లు రిషి లాగ తిరిగాను. సుబ్బులా కూడా ఉన్నాను(నవ్వుతూ)

**ఎవడే సినిమాకి మీరెదురుకున్న టఫ్ ఛాలెంజ్ ఏంటి?**

రిలీజ్ చాలా టఫ్ అనిపించింది. మాకు అప్పుడు బ్యాండ్ విడ్త్ చాలా తక్కువ. ఫైనల్ కాపీ సరిగ్గా చూసుకోలేనంత టెన్షన్ ఉండేది.

**ఇలాంటి కాన్సెప్ట్ మళ్ళీ ఆలోచిస్తారా?**

ఇది ఇష్టపడతారని అప్పుడు నాకు తెలియదు. జస్ట్ తీశాను. వర్కౌట్ అయింది. ప్రతి సినిమా అలానే చేస్తాం. ప్రొడ్యూసర్ యాక్టర్స్ అందరం ఇష్టపడి తీస్తాం. అది ఆడియన్స్ నచ్చితే వెరీ హ్యాపీ.


M&M
MONKS & MONKEYS
MYTHRI
MOVIE DISTRIBUTORS LLP
APRIL 11TH RELEASE
WORLDWIDE
IN THEATRES
అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి
NITIN & BHARATH
RADHAN   M N BALREDDY   PEEKAY   ASHISH TEJA PULALA   SANDEEP BOLLA
CHANDRABOSE · RAKENDU MOULI · SRIDHAR   SEKHAR VJ · VISHWA RAGHU · YASH · RAM · CHITTI
SANGHAMITRA GADDAM   MANASA NUNNA   AEROLLA PRAMOD KUMAR
ANANTH KANCHERLA   FIRST SHOW   VAMSI-SEKHAR
DECCAN DREAMS
MUSIC
PADMASRI ADS

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ 'కోర్ట్'- స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ప్రిమియర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ అఫ్ ఆడియన్స్ వెర్డిక్ట్ ఈవెంట్ నిర్వహించింది.




# 'కోర్ట్' సినిమా నన్ను గెలిపిచింది సినిమాని తెలుగు ప్రేక్షకులు గెలిపించారు

## -సెలబ్రేషన్ అఫ్ ఆడియన్స్ వెర్డిక్ట్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని

**సెలబ్రేషన్ అఫ్ ఆడియన్స్ వెర్డిక్ట్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. నేను ఈ రోజుదాక స్క్రిప్ట్, ప్రేక్షకులు.. ఈ రెండు విషయాలనే నమ్మాను. స్క్రిప్ట్ మా టీంని గెలిచింది. తెలుగు ప్రేక్షకులు సినిమాని గెలిపించారు. కోర్ట్ సినిమా నన్ను గెలిపించింది. ఈ సినిమా విషయంలో, టీం విషయంలో చాలా ప్రౌడ్‌గా ఫీలౌతున్నాను. ఈ వీకెండ్ ఒక పండగలా గడిచింది. రానున్న రోజుల్లో కోర్ట్ పేరు మారుమ్రోగుతుంది. సినిమాని ముందుకు తీసుకెలుతున్న అందరికీ పేరుపేరునా థాంక్ యూ. జగదీష్‌ని చూసిన వెంటనే నమ్మకం కుదిరింది. నేను మొదటి చూసినప్పుడు ఎలా ఉన్నాడో పెద్ద బ్లాక్‌బస్టర్ కొట్టి కూడా అంతే సింపుల్‌గా వున్నాడు. ఇది గ్రేట్ క్వాలిటీ. ఇప్పటి నుంచే అసలు జర్నీ వుంటుంది. దినేష్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఇచ్చాడు. ఈ కథలో విజువల్ చేసే మ్యాజిక్ ప్రతి ఫ్రేంలో కనిపిస్తుంది. ఆర్ట్ డైరెక్టర్ విట్టల్, ఎడిట్ కార్తిక్, మ్యూజిక్ విజయ్ అందరికీ థాంక్. విజయ్ మ్యూజిక్ ఈ సినిమాకి సూపర్ స్టార్. తన మ్యూజిక్‌తో ఎమోషన్ తీసుకొచ్చాడు. నా ప్రొడక్షన్, వాల్ పోస్టర్ సినిమా టీం అందరికీ థాంక్ యూ. ప్రశాంతితో కలసి ఇలాంటి మంచి సినిమాలు చేయడం చాలా ఆనందంగా వుంది. దీప్తి అక్కకి ఈ సినిమాకి సంబధించి అన్ని అప్పగించాను. తను సినిమాని చాలా జాగ్రత్త చూసుకుంది. టీంకి ఒక అక్కలా అయిపొయింది. హర్షగారు వెర్సటైల్ యాక్టర్. ఈ సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుంది. రఘు ఈ సినిమాకి బలం. పూర్ణ చారి అమెజింగ్ లిరిక్స్ రాశారు. ప్రేమ పాట సగం ప్రమోషన్స్ చేసింది. రోషన్ శ్రీదేవి బ్యూటీఫుల్ గా పెర్ఫార్మ్ చేశారు. ప్రభావతి గారికి, సుధాకర్ గారికి నేను ఫ్యాన్ ని. రోహిణి గారు మా అమ్మ. ఆమెను చూస్తేనే బోలెడు పాజిటివిటీ వస్తుంది. శివాజీ గారు విజ్రుంభించి చేసిన సినిమాలో నేను పార్ట్ కావడం చాలా ఆనందంగా వుంది. దర్శి తెలుగు సినిమా నసీరుద్దిన్ షా. తనకంటూ ఒక స్టయిల్ వుంది. తనలో గొప్ప సెటిల్ నెస్ వుంటుంది. కంగ్రాట్స్ దర్శి. కోర్ట్ అనే బ్యూటీఫుల్ జర్నీ ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. ఈ సెలబ్రేషన్స్ త్రూ అవుట్ ది ఇయర్ కంటిన్యూ కావాలని కోరుకుంటున్నాను. థాంక్ యూ'అన్నారు

**హీరో ప్రియదర్శి మాట్లాడుతూ..** బలగం హిట్ తర్వాత ఎలాంటి సినిమా చేయాలని ఆలోచిస్తున్నపుడు రామ్ జగదీశ్ ఈ కథ చెప్పారు. ఈ కథ విని చాలా గొప్పగా ఫీలయ్యాను. మాకు సపోర్ట్ గా దీప్తి అక్క, ప్రశాంతి గారు వచ్చారు. మేమంతా రాకెట్‌లో కూర్చుంటే మమ్మల్ని చుక్కల దాక తీసుకెళ్ళారు. ఆయన నమ్మకపోయుంటే ఇది ఇంత దూరం వచ్చేది కాదు. ఈ సినిమా, మంగపతి పాత్ర గురించి అందరూ చాలా గొప్పగా మాట్లాడుకుంటున్నారు. శివాజీ అన్న మాకు గొప్ప స్ఫూర్తి ఇచ్చారు. ఈ సినిమాలో నాతో పాటు నటించిన అందరికీ థాంక్ యూ. రోహిణీ గారు, శుభలేఖ సుధాకర్ గారితో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. విజయ్ వరల్డ్ క్లాస్ సౌండ్ ఇచ్చారు. దినేష్ ఈ సినిమాకి వెలుగు తీసుకొచ్చారు. విట్టల్ తన కోర్ట్ సెట్‌కి జీవం పోశారు. కార్తిక్ అద్భుతంగా ఎడిట్ చేశారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్ యూ. తెలుగు ప్రేక్షకులు జాతిరత్నాలు. థాంక్ యూ సో మచ్' అన్నారు.

**యాక్టర్ శివాజీ మాట్లాడుతూ...** 25 ఏళ్ళుగా మంగపతి లాంటి క్యారెక్టర్ కోసం ఎదురు చూశాను. ప్రతి ఆర్టిస్ట్‌కి ఒక కల వుంటుంది. ఒక రోజు మొత్తం ఒక ఆర్టిస్ట్ గురించి మాట్లాడుకోవాలని. అది ఈ సినిమాతో తీరింది. నాని గారు ఇండస్ట్రీకి మరో సూపర్ స్టార్ కృష్ణ. ఆయనలానే కొత్త తరహాలో దమ్మున్న సినిమాలు చేస్తున్నారు. ఆయన వాల్ పోస్టర్ నుంచి ఎంతోమంది దర్శకులు. సినిమాలు చేయాలని కసి నాకూ వుంది. ఆ కసికి సాకారం నాని గారు రామ్ ఇచ్చారు. ఇకపై సినిమాలు చేస్తాను. ఈ సినిమా గొప్ప ఎక్స్ పీరియన్స్. ఈ సినిమాలో పని చేసిన అందరూ అద్భుతంగా చేశారు. మంగపతి లాంటి పాత్ర లైఫ్ లో ఒకేసారి వస్తుంది. ఆ కిక్ ని ఇప్పుడు ఎంజాయ్ చేస్తున్నాను. ఈ సినిమా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు. సినిమా జిందాబాద్.. ప్రొడ్యూసర్ జిందాబాద్.'అన్నారు.



**డైరెక్టర్ రామ్ జగదీశ్ మాట్లాడుతూ..** సినిమా విషయంలో చాలా ప్రౌడ్ గా ఫీలౌతున్నాను. సినిమాకి చాలా పవర్ వుంది. సినిమా జీవితాన్ని మార్చగలదు. నాని గారి ప్రోడక్ట్ అని చెప్పడం ప్రౌడ్ గా వుంది. ప్రియదర్శి అన్న థాంక్ యూ. మంగపతి క్యారెక్టర్ లో శివాజీగారిని తప్పితే మరొకరిని ఊహించలేదు. నటీనటులు, టెక్నికల్ టీం, మీడియా, ఇంత సక్సెస్ ఇచ్చిన తెలుగు ఆడియన్స్ అందరి విషయంలో చాలా ప్రౌడ్ గా ఫీలౌతున్నాను'అన్నారు

**యాక్టర్ రోహిణి మాట్లాడుతూ..** సినిమా అన్ని చోట్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. రామ్ జగదీశ్ అద్భుతమైన రైటింగ్ తో గొప్ప కథ చెప్పారు. మాస్టర్ స్క్రీన్ ప్లే రాశారు. సినిమా చూస్తున్నప్పుడు చాలా చోట్ల చప్పట్లు కొట్టారు. నాని గారు ట్రూ ట్యాలెంట్‌ని ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నారు. మంచి సినిమా ఇస్తే ఆడియన్స్ గొప్పగా సెలబ్రేట్ చేస్తారని చెప్పడానికి ఈ సినిమా మరో నిదర్శనంగా నిలిచింది'అన్నారు.

**యాక్టర్ హర్ష వర్ధన్ మాట్లాడుతూ..** కోర్ట్ సినిమా ఇంత అద్భుతంగా ఉండటానికి కారణం నాని గారి జడ్జ్మెంట్. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ లో పని చేసిన అందరికీ ఒక ప్రత్యేకమైన గౌరవం దక్కుతుంది. ఇది గొప్ప సంస్కారం. ఈ సక్సెస్ మీట్ లో అందరూ అందరికీ క్రిడెట్స్ ఇవ్వడం చాలా అనందంగా వుంది. నాని గారు ఇచ్చిన స్టేట్మెంట్ మామూలుది కాదు. అది ఆయన కాన్ఫిడెన్స్. ఆయన గ్రోత్ చుస్తూనే వున్నాను. ఆయన స్టార్ అవ్వడమే కాదు స్టార్ మేకర్ అయ్యారు. గట్స్ వుంటేనే ఇలాంటి సినిమాలు తీయగలం. టీం అందరికీ ఆల్ ది బెస్ట్'అన్నారు

**యాక్టర్ శుభలేఖ సుధాకర్ మాట్లాడుతూ..** కోర్ట్ సినిమాకి ప్రేక్షకులు ఇచ్చిన తీర్పు అద్భుతం. నాని గారు ఒక ప్రేక్షకుడిగా ఆలోచించి సినిమాని చేస్తారు. నాని గారు లాంటి వ్యక్తులు వుంటే ఇలాంటి అద్భుతాలు తెరపైకి వస్తాయి. ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగ వుంది. ఇందులో శివాజీ గారి మంగపతి క్యారెక్టర్ కి హ్యాట్సప్. ఈ సినిమాని ఇంత గొప్పగా ఆదరించిన అందరికీ ధన్యవాదాలు'అన్నారు.

**నిర్మాత వెంకట్ బోయినపల్లి మాట్లాడుతూ..** అందరికీ థాంక్ యూ. ఈ సినిమాలో పని చేసిన అందరికీ కంగ్రాట్స్. శివాజీ గారు నా ఫేవరేట్. ఇందులో ప్రేమలో పాట నాకు చాలా నచ్చింది. సిరివెన్నెల గారిని గుర్తుకు తెచ్చింది. ఈ పాట విన్నప్పుడే బ్లాక్ బస్టర్ అవుతుందని చెప్పాను. నాని గారు ఈ సినిమా విషయంలో ఇచ్చిన స్టేట్మెంట్ నాకు పెద్ద సర్ ప్రైజ్ అనిపించలేదు. ఎందుకంటే ఆయనపై నాకు నమ్మకం వుంది. శ్యామ్ సింగరాయ్ సినిమాకి కూడా ఇలానే చెప్పారు. ఆయన జడ్జ్మెంట్ పై నాకు నమ్మకం వుంది. నాని గారు ఎందరికో లైఫ్ ఇచ్చారు. నిర్మాతగా మాకు కూడా మంచి కాన్ఫిడెన్స్ ఇస్తారు. ఆయన దర్శకులని నిర్మాతలని పరిచయం చేస్తూ నాలుగు కాలాలు పాటు ఇలానే వుండాలని కోరుకుంతున్నాను'అన్నారు

**యాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ..** నా సినిమాని ఆడియన్స్‌తో కలిసి చూడటం ఓ డ్రీం. ఆడియన్స్ తో కలసి చూడటం గొప్ప అనుభూతి. నాని గారికి థాంక్ యూ. దీప్తి, ప్రశాంతి గారికి అందరికీ థాంక్. సినిమాని తప్పకుండా థియేటర్స్ లో చూడండి'అన్నారు.

**యాక్టర్ రోషన్ మాట్లాడుతూ..** మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్. ఈ సక్సెస్ చాలా అనుభూతిని ఇచ్చింది. డైరెక్టర్ రామ్ అన్నకి థాంక్ యూ. దీప్తి అక్క ప్రశాంతి గారికి థాంక్. మంచి కంటెంట్ వున్న సినిమా తీస్తే ఆడియన్స్ లవ్ ఇస్తారని మరోసారి ప్రూవ్ అయ్యింది.నాని అన్న లవ్ యూ. ఇంత గొప్ప విజయం ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్ యూ' అన్నారు

**నిర్మాత దీప్తి గంటా మాట్లాడుతూ..** డైరెక్టర్ జగదీశ్ సినిమా పిచ్చోడు. తను సినిమా గురించి తప్పా మరొకటి మాట్లడడు. వాల్ పోస్టర్ సినిమాతో తన జర్నీ మొదలుకావడం ఆనందంగా వుంది. ప్రియదర్శి పెర్ఫార్మెన్స్ బ్రిలియంట్. మంగపతి క్యారెక్టర్ లో శివాజీ గారిని షాక్ అయ్యాను. ఇది ఆయనకి గ్రేట్ కం బ్యాక్ కావడం ఆనందంగా వుంది. సురభి, రోహిణీ గారు అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. రోషన్ శ్రీదేవి చాలా ప్యాషన్ తో నటించారు. వీరికి చాలా మంచి ఫ్యూచర్ వుంటుంది. విజయ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. దినేష్ గారి తన ఫ్రేమింగ్ తో సినిమాకి రిచ్ నెస్ తీసుకొచ్చారు. కార్తిక్ గారు సినిమాని పర్ఫెక్ట్ గా ఎడిట్ చేశారు. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్ యూ. నానికి థాంక్ యూ చెప్పలేను. తను నాపై ఎంతో నమ్మకం ఉంచాడు. అలాగే ప్రశాంతి గారు కూడా. మేము అనుకున్నదాని కంటే సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది'అన్నారు.

**మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ మాట్లాడుతూ...** జగదీశ్ గారు అద్భుతమైన క్లారిటీ స్క్రిప్ట్ చెప్పారు, ఆయనతో జర్నీ మెమరబుల్. రెండు ట్యూన్స్ వెంటనే ఓకే చేశారు. దీప్తి ప్రశాంతి గారికి థాంక్ యూ. డైరెక్టర్ విజన్ తో మ్యూజిక్ అద్భుతంగా వచ్చింది. నాని గారు నాకు ఒక బ్రదర్ లా అనిపిస్తారు. నానికి గారికి ఎప్పటికీ రుణపడి వుంటాను'అన్నారు.

**యాక్టర్ సురభి ప్రభావతి మాట్లాడుతూ..** సినిమాకి ఎక్కడ చూసినా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. చేసింది మేమే అయినా సినిమా చూస్తున్నప్పుడు చాలాసార్లు ఏడుపు వచ్చేసింది. ఇంత మంచి సినిమా ఇచ్చిన వాల్ పోస్టర్ సినిమా కి థాంక్యూ సో మచ్. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు.

**లిరిక్ రైటర్ పూర్ణాచారి మాట్లాడుతూ..** నాని గారు చెప్పారంటే అవుతుంది అందులో సందేహం లేదు. నాని గారు బ్యానర్‌లో రాయడం చాలా ఆనందంగా ఉంది. రామ్ ప్రియదర్శి ఎప్పుడు కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేస్తారు. దీప్తి గారు ప్రశాంతిగారికి థాంక్యూ సో మచ్. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు.

**యాక్టర్ కమల్ మాట్లాడుతూ..** నానిగారి వలన నాకు నాలుగు సూపర్ హిట్ సినిమాల్లో నటించిన అవకాశం దక్కింది. నాని గారికి థాంక్యూ సో మచ్. ఈ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది.మంచి విజయాన్ని ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్యూ సో మచ్'అన్నారు

**యాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..** ఈ సినిమా సక్సెస్‌లో నేను భాగం పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. వాల్ పోస్టర్ సినిమా అంటే ఒక బ్రాండ్. రామ్ జగదీష్ గారి టీం పర్ఫెక్ట్ టీం. చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ క్రెడిట్ అంతా నాని గారికి దక్కుతుంది . ఈ సినిమాలో నా క్యారెక్టర్ కి చాలా మంచి అప్రిసియేషన్ వచ్చింది. ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

# తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**అధ్యక్షుడిగా రమణ వంక బాధ్యతలు** | **ముఖ్య అతిథిగా తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు** | **అభినందనలు తెలిపిన డైరెక్టర్లు మారుతి, హరీష్ శంకర్**

తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అండ్ అసిస్టెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కొలువుదీరింది. హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అండ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రమణ వంక, ప్రధాన కార్యదర్శిగా కెఎం రాజీవ్ నాయర్, కోశాధికారిగా ఎం తిరుపతి, ఇతర పాలక సభ్యులు ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించారు.





**ఈ సందర్భంగా నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ..** "తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ట్ డైరెక్టర్స్ నిర్మాతల బాధ్యతల గురించి ఆలోచించాలని, కలిసి కట్టుగా ముందుకు వెళదాం" అని చెప్పారు.



**డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ..** "నేను కూడా ఆర్ట్ డైరెక్టర్‌నే. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ నుంచే వచ్చి డైరెక్టర్ అయ్యాను. ఆర్ట్ విభాగం విలువ నాకు తెలుసు. ఇతర భాషల వారిని తెచ్చుకోకుండా అద్భుతమైన టాలెంట్ ఉన్న తెలుగు ఆర్ట్ డైరెక్టర్లనే తీసుకొండి. బాధ్యతలు స్వీకరించిన తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అభినందనలు." అని దిల్ రాజు చెప్పారు.



**డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ..** "మా ఆర్ట్ డైరెక్టర్‌లతో మా డైరెక్టర్ల బంధం ఎంతో ముఖ్యమైంది. సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలబడి ఎంతో కష్టపడతారు. డైరెక్టర్ల తర్వాత అంతటి కృషి కూడా వారిదే కాబట్టి వారిని ఆర్ట్ డైరెక్టర్లు అంటున్నాం. ఆర్ట్ డైరెక్టర్ల సమస్యలు కూడా తీరాలని కోరుకుంటూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను." అని అన్నారు.





**తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు రమణ వంక మాట్లాడుతూ..** "ఆర్ట్ విభాగం అనేది ఇండస్ట్రీలో కీలకమైంది. సినిమాలో అన్ని విభాగాల్లోకి సాంకేతికత వస్తోంది. ఆర్ట్ విభాగంలోనూ ఏఐ, వర్చువల్ రియాలిటీ టెక్నాలజీ మొదలైంది. ఈ తరుణంలో టెక్నాలజీ సంస్థలతో మేము కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాము. మా డిఫర్ట్‌మెంట్ సభ్యులు ఎందుర్కొంటున్న పలు సమస్యలను తీర్చుడానికి అసోషియేషన్ కృషి చేస్తుంది" అని తెలిపారు.











**ప్రధాన కార్యదర్శి కె.ఎం. రాజీవ్ నాయర్ మాట్లాడుతూ..** "అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చిన కూడా వారికీ అందుబాటులో ఉండి వాటిని పరిష్కరించేందుకు మేము కృషి చేస్తాం. ఎటువంటి భేషజాలు లేకుండా అందరికి సమ న్యాయం చేసి వారు వృత్తి పరంగా, ఆర్ధిక పురోగతికి అండగా ఉండేలా అసోసియేషన్ తరపున కృషి చేస్తాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, డైరెక్టర్ మారుతి, డైరెక్టర్ హరీష్ శంకర్, వైవీఎస్ చౌదరి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.









# సంబరాల యేటిగట్టు టీం సెలబ్రేట్స్ హోలీ

**మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టుతో తన కెరీర్‌ను న్యూ హైట్స్ కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ లో సాయి దుర్గ తేజ్ నెవెర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్నారు. బ్లాక్‌బస్టర్ హనుమాన్‌తో భారీ విజయం సాధించిన తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.**

హోలీ శుభ సందర్భంగా, మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇది మొత్తం టీం వారి ముఖాల్లో ఆనందంతో నిండినట్లు చూపిస్తుంది. SDT తన టీం ఉత్సాహపరిచేందుకు తన చేతిని పైకెత్తడం కనిపిస్తుంది. ఈ గెస్చర్ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది. ఇప్పటికే విడుదలైన కార్నేజ్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సంబరాల యేటిగట్టు చుట్టూ ఉన్న బజ్ నెక్స్ట్ లెవల్‌కి చేరుకుంది సంబరాల యేటిగట్టు షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం టీం హైదరాబాద్‌లో ఒక పాటను చిత్రీకరిస్తోంది.

భారీ బడ్జెట్‌తో సంబరాల యేటిగట్టు సాయి దుర్గతేజ్‌కు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌లో అద్భుతమైన సాంకేతిక బృందం ఉంది. వెట్రి పళనిసామి సినిమాటోగ్రఫీ, బి.అజనీష్ లోక్‌నాథ్ సంగీతం.

ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది.

# రామ్ పోతినేని #RAPO 22 రాజమండ్రి షెడ్యూల్ పూర్తి

**ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను నిర్మిస్తోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. అందుకని ౘ%=ఙూాఙా%22ను వర్కింగ్ టైటిల్‌గా వ్యవహరిస్తున్నారు. రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ ముగించుకుని చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది.**



రాజమండ్రిలో 34 రోజుల పాటు నాన్ స్టాప్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేసింది RAPO22 యూనిట్. ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు ఒక యాక్షన్ సీక్వెన్స్, ఇంకా ఇంపార్టెంట్ టాకీ సీన్స్ షూటింగ్ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అందమైన లొకేషన్లను అంతే అందంగా క్యాప్చర్ చేశామని చిత్ర బృందం చెబుతోంది.

రాజమండ్రిలో జరిగిన చిత్రీకరణలో హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సహా రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితర తారాగణం మీద సినిమా చిత్రీకరించారు. మార్చి 28వ తేదీ నుంచి హైదరాబాద్ షెడ్యూల్ మొదలవుతుందని నిర్మాతలు తెలిపారు.

రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ఇతర తారాగణం. ఈ చిత్రానికి **ప్రొడక్షన్ డిజైనర్ :** అవినాష్ కొల్లా, **ఎడిటర్:** శ్రీకర్ ప్రసాద్, **సినిమాటోగ్రఫీ:** సిద్ధార్థ్ నూని, **మ్యూజిక్:** వివేక్ - మెర్విన్, **సీఈవో:** చెర్రీ, **ప్రొడక్షన్ హౌస్:** మైత్రి మూవీ మేకర్స్, **ప్రొడ్యూసర్స్:** నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్, **కథ - కథనం - దర్శకత్వం:** మహేష్ బాబు పి.

# 'కిస్ కిస్ కిస్సిక్' హిలేరియస్ ఎంటర్‌టైనర్

## -ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో నిర్మాత నవీన్ ఎర్నేని

**మోస్ట్ ఎవైటెడ్ హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'కిస్ కిస్ కిస్సిక్' ప్రామెసింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. శివ్ హరే దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శుశాంత్, జాన్య జోషి, విధి వంటి న్యూ ట్యాలెంట్ పరిచయం అవుతుండగా, విజయ్ రాజ్, మురళీ శర్మ వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని గణేష్ ఆచార్య భార్య విధి ఆచార్య (V2S ప్రొడక్షన్) నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన గణేష్ ఆచార్య స్వయంగా కొరియోగ్రఫీ చేస్తున్నారు. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ వున్న మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మల్టీ లాంగ్వేజ్‌లో గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం మార్చి 21న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.**




**ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో గణేష్ ఆచార్య మాస్టర్ మాట్లాడుతూ..** నన్ను, ఈ సినిమాని సపోర్ట్ చేసిన మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ గారికి, రవి గారికి థాంక్ యూ. వారు నాకు చాలా ప్రేమని ఇచ్చారు. పుష్ప 1, పుష్ప 2 ఈ రెండు చిత్రాలు కలిపి దాదాపు ఐదేళ్ళు వాళ్ళ కంపెనీలో పని చేశాను. వాళ్ళతో వర్క్ చేస్తున్నపుడు ఫ్యామిలీతో వర్క్ చేసినట్లుగానే వుంటుంది. ప్రతిది ప్లాన్‌గా చేస్తారు. ప్రతిది రెడీగా వుంటుంది. నేను వర్క్ చేసిన బెస్ట్ కంపెనీ ఇది. పుష్ప 'కిస్ కిస్ కిస్సిక్' సాంగ్ బిగ్ హిట్. ఇదే టైటిల్‌తో ఈ సినిమా మార్చి 21న వస్తోంది. ఇందులో చాలా బ్యూటీఫుల్ కాన్సెప్ట్ వుంది. యాక్షన్ రియల్ షతీస్ చేశారు. తొమ్మిది పాటలు వున్నాయి. న్యూ ట్యాలెంట్ ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. వీళ్ళకి ఎలాంటి సినీ నేపథ్యం లేదు. చాలా కష్టపడి వర్క్ చేశారు. ట్రైలర్‌లో ప్రూవ్ చేసుకున్నారు. తెలుగు సినిమా నాకు చాలా నచ్చింది. బన్నీ, చరణ్, ఎన్టీఆర్, చిరంజీవిగారు లాంటి బిగ్ స్టార్స్‌తో వర్క్ చేసే అవకాశం వచ్చింది. ఇక్కడ నటులకు, టెక్నిషియన్స్‌కి గొప్పగా గౌరవిస్తారు. తెలుగు చిత్ర పరిశ్రమ నాకు చాలా ఇష్టం. సినిమా హిందీ, తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం భాషలో అందుబాటులో వుంది. తప్పకుండా సినిమా చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అన్నారు

**మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈ సినిమా మేము చేయడానికి ప్రధాన కారణం గణేష్ ఆచార్య మాస్టర్. గణేష్ ఆచార్య మాస్టర్ తో మాకు చాలా మంచి అసోసియేషన్ ఉంది. మాకు చాలా సినిమాలు చేశారు. ఈ సినిమా రషెస్ చూశాను చాలా అద్భుతంగా ఉన్నాయి. గణేష్ మాస్టర్ గారిని అప్రిషియేట్ చేస్తున్నాను. సినిమాని చాలా లావిష్‌గా తీశారు. మొత్తం తొమ్మిది పాటలు వున్నాయి. అందులో ఐదు పాటలు ట్రెండింగ్‌లో వున్నాయి. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను' అన్నారు.

**హీరో సుశాంత్ మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. హైదరాబాదుకు రావడం చాలా ఆనందంగా ఉంది. మాది తెలంగాణ మహారాష్ట్ర బోర్డర్. నాకు తెలుగు ఆడియన్స్‌తో చాలా డీప్ కలెక్షన్ ఉంది. యాక్షన్ రొమాన్స్ కామెడీ సాంగ్స్ అన్ని అద్భుతంగా ఉంటాయి. ఫ్యామిలీ అందరితో కలిసి చూడదగ్గ సినిమా ఇది. తప్పకుండా సినిమాను చూసి మమ్మల్ని ఎంకరేజ్ చేస్తారని కోరుకుంటున్నాను. గణేష్ ఆచార్య మాస్టర్ గారి ప్రొడక్షన్లో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన నాపై ఎంతో నమ్మకాన్ని ఉంచారు అందుకు ఆయనకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ఈ సినిమాకి ఆయనే బ్యాక్ బోన్. ఈ సినిమా వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్'అన్నారు

**యాక్టర్ జాన్య జోషి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం హైదరాబాద్‌కి ఫస్ట్ టైం రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి హిందీ టైటిల్ పింటూకి పప్పి. నేను పప్పీ రోల్ ప్లే చేశాను ఈ సినిమాలో అద్భుతమైన పాటలు కథ కామెడీ సీన్స్ ఉన్నాయి. చాలా ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి నిర్మాతలకు ధన్యవాదాలు'అన్నారు

**యాక్టర్ విధి మాట్లాడుతూ...** తెలుగు ప్రేక్షకులకు నమస్కారం. ఈనెల 21న రిలీజ్ అవుతున్న మా కిస్ కిస్ కిస్సిక్ ప్రమోషన్స్‌కి హైదరాబాద్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన గణేష్ ఆశ్చర్య మాస్టర్ గారికి ధన్యవాదాలు చాలా ఆనందంగా ఉంది. ఆయన చాలా హంబుల్ గా ఉంటారు ఆయనతో సుశాంత్ వెరీ హార్డ్ వర్కింగ్ పర్సన్. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. సినిమా తప్పకుండా అందరినీ అలరిస్తుంది' అన్నారు.


SRINIVASAA SILVER SCREEN
From The Writer of
DR. ANIL VISHWANATH as SHOWRUNNER
PAVAN KUMAR PRESENTS
12A
RAILWAY
COLONY
SRINIVASAA CHITTURI NANI KASARAGADDA DR.ANIL VISHWANATH
BHEEMS CECIROLEO KUSHENDAR RAMESH REDDY CHINNA
RADHAKRISHNA KODURI SHIVARAMA KRISHNA NEO STUDIOS ANNAPURNA STUDIOS RAGHU THAMMAREDDY
AKULA NAG GAUTHAM MANNAVA RAM SUNKARA VAMSI - SEKHAR VISHNU THEJ PUTTA
NEO STUDIOS

**సప్తగిరి హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యుమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (%హాఎజ%) ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి ముఖ్య అతిధులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది.**

**హాస్యబ్రహ్మ బ్రహ్మానందం మాట్లాడుతూ..** అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకి రావడానికి ప్రధాన కారణం సప్తగిరి. చిరంజీవి గారు మొన్న బ్రహ్మ ఆనందం ఈవెంట్ కి ఇన్విటేషన్ లేకుండానే నేనే వస్తానని వచ్చారు. పెద్దవాళ్ల దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన విషయం. రీసెంట్‌గా ఆ విషయం నేర్చుకున్నాను కాబట్టే ఈ వేడుకకి ఏ ఇన్విటేషన్ లేకుండా వచ్చాను. తమ్ముడు సప్తగిరి సినిమా ఇది. తమ్ముడు కంటే ఒక హాస్య నటుడు సినిమా హిట్ కావాలని ఉద్దేశంతో ఇక్కడికి వచ్చాను. ఇన్విటేషన్ అనేది స్నేహితుల మధ్య జరిగేది ఆత్మీయులు మధ్య పిలుపులు ఉండవు. ఈ సినిమా కోసం సప్తగిరి చాలా శ్రమ పడ్డాడు. గత 15 రోజులుగా ఏకాకిగా తిరిగాడు. అందరితో కలిసిపోయి తన ప్రతిభని ప్రదర్శించి కనిపించి కనిపించని అందరి దేవుళ్ళని మొక్కుకున్నాడు. విజయం సాధిస్తే సినిమాని నమ్ముకుని వచ్చిన నేను హాయిగా నాలుగు మెతుకులు తిని బతుకుతాను అని చెప్పాడు. ఈ మాట మీతో పంచుకోవాలని ఈ వేడుకకు వచ్చాను. ప్రేక్షకుల్ని పదికాలాల పాటు నవ్వించాలనే తపన పడేవాడు హాస్యనటుడు. హాస్య నటుడుది మనల్ని నవ్వించే వృత్తి. నిజంగా ఇది పవిత్రమైనది. నాకు ఈ అవకాశం కల్పించిన మిత్రులందరికీ నా హృదయ పూర్వక నమస్కారాలు. ఈ సినిమా ట్రైలర్ చూశాను. చాలా నచ్చింది. ఇందులో అన్నపూర్ణమ్మ ఉంది. తనని అప్పా అని పిలుస్తాను. ట్రైలర్లో ఆమెని చూశాక ఒక 40 ఏళ్ల జర్నీ గుర్తు కొచ్చింది. పెళ్ళికాని ప్రసాద్ సినిమాని మంచి హిట్ చేసి మంచి హాస్యనటుడికి మంచి జీవితాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను' అన్నారు

# పెళ్ళికాని ప్రసాద్ సినిమాని మంచి హిట్ చేసి.. సప్తగిరికి మంచి జీవితాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను

## - ప్రీరిలీజ్ ఈవెంట్ లో హాస్య బ్రహ్మ బ్రహ్మానందం



**ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో సప్తగిరి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. బ్రహ్మానందం గారి మాటలతో నా మనసు బరువెక్కింది. ఇది జీవితంలో మర్చిపోలేని రోజు. గురువుగారికి పాదాభివందనం. మారుతి అన్న నన్ను వాళ్ళ ఇంట్లో ఒక ఫ్యామిలీ మెంబర్ లాగా చూస్తారు. నా జీవితం మారుతి అన్నతోనే స్టార్ట్ అయింది. ఈ సినిమాకి అండ దండ కొండలాగా నిలబడటం జీవితంలో మర్చిపోలేను. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన నిర్మాత ఎస్కేన్ గారికి థాంక్యూ. ఈ సినిమాని రిలీజ్ చేస్తున్న హర్షిత్ రెడ్డి గారికి థాంక్యూ. ఎస్విసిలో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నందుకు వారికి రుణపడి ఉంటాను. దాదాపు ఏడాదిగా ఈ సినిమా కోసం కష్టపడ్డాం. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి చాలా అద్భుతంగా తీశాడు చాలారోజుల తర్వాత నాకు మంచి కంటెంట్‌తో ఉన్న సినిమాని ఇచ్చాడు. అభిలాష్ చాలామంచి డైరెక్టర్ అవుతాడు. తనకి ఈ సినిమా చాలా కొత్త జీవితాన్ని ఇస్తుంది. మా నిర్మాతలు చాలా ప్యాషన్‌తో పని చేశారు. ప్రమోదిని గారు తన క్యారెక్టర్‌లో డామినేట్ చేశారు. ఇకపై ఆమెకు వచ్చే క్యారెక్టర్‌లో చాలా మార్పులు వస్తాయి. ఈ సినిమా చూసిన వాళ్లంతా కూడా ప్రమోదనిగారి యాక్టింగ్ గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నారు. ఈ సినిమాలో నాకు మా ఫాదర్ క్యారెక్టర్ చేసిన మురళీధర్ గారికి చాలా మంచి కెమిస్ట్రీ ఉంటుంది. మా ఇద్దరి క్యారెక్టర్స్ మిమ్మల్ని చాలా అలరిస్తాయి. హీరోయిన్ ప్రియాంక శర్మ చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఈ సినిమా తర్వాత తనకి మంచి అవకాశాలు వస్తాయి. సినిమా ఫన్ బ్లాస్ట్‌లా ఉంటుంది. మార్చ్ 21న థియేటర్స్‌కి వస్తున్నాం. మీ గొప్ప మనసుతో ఆదరించాలని కోరుకుంటున్నాను. 100% థియేటర్స్‌లో ఆడియన్స్‌ని నవ్విస్తాం. 20 సంవత్సరాలు అయింది ఇండస్ట్రీకి వచ్చి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాను. కమెడియన్ గా మీ గుండెల్లో నిలిచిపోయే సినిమాలు చేశాను. హీరోగా మంచి సినిమాలు చేశాను. ప్రతిసారి నన్ను నేను నిలబెట్టుకోవడానికి చేసిన యుద్ధంలో ఇండస్ట్రీ, ఆడియన్స్ నాకు అండగా ఉన్నారు. ప్రభాస్ అన్న, వెంకటేష్ గారు, మారుతి అన్న, ఎస్కేన్‌గారు దిల్ రాజ్‌గారు, శిరీష్‌గారు, హర్షిత్ అన్న, అనిల్ రావిపూడి అన్న ఇంతమంది గొప్ప వ్యక్తుల బ్లెస్సింగ్స్ మా సినిమాకి దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ వేడుకు వచ్చి మమ్మల్ని బ్లెస్ చేసిన జగన్ అన్నకే థాంక్ యూ. ఇండస్ట్రీ నుంచి ఈ సినిమా గొప్ప సక్సెస్ అవుతుందనే బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ప్రేక్షక దేవుళ్ళు మా సినిమాని ఆదరించి గొప్ప విజయాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. సినిమా చూసే ప్రతి ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. పెయిడ్ ప్రీమియర్స్ 100% ఫుల్ అవుతున్నాయి. దయచేసి సినిమా చూడండి. బ్లెస్ చేయండి. మీ ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తున్నాను' అన్నారు

**డైరెక్టర్ అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. బ్రహ్మానందం గారికి మారుతి గారికి హర్షిత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. మా సినిమాని బ్లెస్ చేసినందుకు చాలా థాంక్యూ. మార్చి 21న సినిమా రిలీజ్ కానుంది అందరూ థియేటర్స్ లో తప్పకుండా చూడండి'అన్నారు

**అనంతపురం జగన్ మాట్లాడుతూ...** అందరికీ ధన్యవాదాలు. వినోదాన్ని పెంచి ఆరోగ్యాన్ని కలిగించే ఆర్టిస్టులు మన తెలుగు ఇండస్ట్రీలో ఉన్నారు అది మనందరికీ గర్వకారణం. సప్తగిరి గారు అందరు హీరోలతో ఆర్టిస్ట్‌గా చేశారు. అందరివాడు ఆత్మీయుడు. పెళ్లికాని ప్రసాద్ సినిమా అందర్నీ అలరించి గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాతో మరో 20 ఏళ్లు నిలబడతాడు. ఈ సినిమా అందర్నీ అలరిస్తుందని నమ్ముతున్నాను' అన్నారు

**ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ మాట్లాడుతూ..** లెజెండరీ బ్రహ్మానందం గారు ఈవెంట్ కొచ్చి బ్లెస్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆయన ఎన్నో జనరేషన్స్‌కి ఇన్స్పిరేషన్. సప్తగిరి హాస్యం చాలా బాగుంటుంది. ప్రేమ కథా చిత్రం నుంచి ఇప్పటివరకు ఆయనతో చాలా సినిమాలు చేశాం. తను పెళ్లికాని ప్రసాద్ సినిమా గురించి చాలా నమ్మకంగా చెప్పాడు. సినిమా సౌండ్ చేసే టైం వచ్చింది. మార్చి 21న సినిమా రిలీజ్ కాబోతుంది. ఎస్విసి సంస్థ గోల్డెన్ హ్యాండ్ ఈ సినిమా మీద పడిందంటే కచ్చితంగా సినిమా చాలా పెద్ద సౌండ్ చేస్తుంది. సినిమాలో పనిచేసిన అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్' అన్నారు

**ప్రొడ్యూసర్ హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. పెళ్లికాని ప్రసాద్ సినిమా ఈనెల 21న ఎస్విసి ద్వారా రిలీజ్ కానుంది. చాలా మంచి ఎంటర్టైన్మెంట్ ఉన్న సినిమా ఇది. చూసినవారు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ఎగ్జామ్ టైం కాబట్టి మంచి స్ట్రెస్ బస్టర్‌గా ఉంటుంది. తప్పకుండా అందరూ థియేటర్స్ కి వెళ్లి సప్తగిరి గారు చేసిన ఈ మంచి ఎంటర్టైనర్ ని చూడాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్'అన్నారు

**డైరెక్టర్ డార్లింగ్ స్వామి మాట్లాడుతూ..** బ్రహ్మానందం గారికి మారుతి గారికి ఎస్కే గారికి హర్షిత్ గారికి ధన్యవాదాలు. సప్తగిరి ఈ సినిమాని మాకు చూపించారు. సినిమా చూస్తున్నప్పుడు ప్రేమ కథ చిత్రం గుర్తుకొచ్చింది. అందులో ఎంత బాగా నటించాడో దానికి డబల్ నవ్వులు ఈ సినిమాలో ఉన్నాయి. తప్పకుండా థియేటర్స్‌లో చూడదగ్గ సినిమా ఇది అందరూ థియేటర్స్ చూసి ఎంజాయ్ చేయండి'అన్నారు

**హీరోయిన్ ప్రియాంక శర్మ మాట్లాడుతూ..** బ్రహ్మానందంగారికి మారుతిగారికి నిర్మాత ఎస్ కే ఎన్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. డైరెక్టర్ అభిలాష్‌గారి బ్లాక్ బస్టర్ జర్నీ ఈ ఫ్రైడే నుంచి స్టార్ట్ కాబోతుంది. మా నిర్మాతలు చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశారు ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సప్తగిరిగారి ఎనర్జీ ఫ్యాషన్ పాజిటివిటీ అద్భుతం. నాకు చాలా స్ఫూర్తినిచ్చేయి. మార్చి 21న ఈ సినిమాని ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. చాలా హార్ట్ ఫుల్‌గా ఈ సినిమా తీశాం. మీ అందరినీ అలరిస్తుందని నమ్మకం ఉంది'అన్నారు

**యాక్టర్ ప్రమోదిని మాట్లాడుతూ..** మార్చి 21న పెళ్లికాని ప్రసాద్ సినిమా వస్తుంది ఫ్యామిలీ అంతా హాయిగా ఎంజాయ్ చేసే సినిమా ఇది. ఈ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ గారికి ప్రొడ్యూసర్ గారికి సప్తగిరిగారికి అందరికీ థాంక్యు వెరీ మచ్.' అన్నారు

**యాక్టర్ అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ..** అందరికీ హృదయపూర్వక నమస్కారాలు. పెళ్ళికాని ప్రసాద్ సినిమా హాయిగా నవ్వుకునేలా ఉంటుంది. అందరూ వెళ్లి చూడండి ప్రసాద్‌కి పెళ్లి ఎందుకు కాలేదు తెలుస్తుంది. సినిమాల్లో ప్రతి సీన్ నవ్వుతూనే ఉంటారు. డైరెక్టర్ గారు చాలా అద్భుతంగా తీశారు. తప్పకుండా మీరు థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అన్నారు

**యాక్టర్ శ్రీనివాస్ వడ్లమాని మాట్లాడుతూ..** ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి నవ్వు చాలా అవసరం. అలాంటి నవ్వులు పంచే మా పెళ్ళికాని ప్రసాద్. ఈ సినిమాలో నేను చాలా చిత్రమైన పాత్ర వేశాను తప్పకుండా సినిమా మీ అందరిని అలరిస్తుంది' అన్నారు.

**ప్రొడ్యూసర్ కేవై బాబు మాట్లాడుతూ..** అందరికి నమస్కారం. బ్రహ్మానందం గారు ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. అలాగే మారుతిగారికి మా కృతజ్ఞతలు. పెళ్ళికాని ప్రసాద్ మార్చ్ 21న రిలీజ్ కాబోతుంది మీరంతా కడుపుబ్బాని అవుతారు' అన్నారు.

**బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ..** చిన్న సినిమా సక్సెస్ ని చాలా ఎంజాయ్ చేస్తున్నాను. నాని గారు ప్రొడ్యూస్ చేసిన కోర్టు సినిమా మంచి హిట్ అయి ఆడియన్స్ అందరూ థియేటర్స్ కి వచ్చిన సినిమా చూస్తుంటే చాలా ఆనందం కలిగింది. ఇదే మార్చిలో ఈ రోజుల్లో సినిమా విడుదలై జనాలందరూ గొప్పగా ఆదరించారు. మంచి కంటెంట్ ఇస్తే ఎప్పుడూ ఆడియన్స్ సపోర్ట్ ఉంటుందని ప్రూవ్ చేశారు. సప్తగిరి హీరోగా చేస్తుంటాడు. కమెడియన్ గా చేస్తుంటాడు. పెళ్లి కాని ప్రసాద్ కథ చాలా బాగుందని తను బిగినింగ్ నుంచి చెప్తూ వచ్చాడు. ఒకరోజు సినిమా చూపించాడు. సినిమా ఫస్ట్ అఫ్ చూసి బాగుంది అని చెప్పాను. సెకండాఫ్ చూసిన తర్వాత ఇంకా బాగా నచ్చింది. పల్లెటూరి వాతావరణం లో ఒక మంచి కథని రైటర్స్ చాలా అద్భుతంగా రాశారు. డైరెక్టర్ చాలా అద్భుతంగా తీశాడు. ఎక్కడా బోర్ కొట్టకుండా సినిమా ట్రెండీగా ఉంది. ఒక మంచి సినిమా చూసామని ఫీలింగ్ వస్తుంది. ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంది. అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను. ఫ్యామిలీ అంతా కలిసి హ్యాపీగా చూసే సినిమా. ఇది సినిమాలో కంటెంట్ హీరో అని నమ్మి వెళితే ఈ సమ్మర్ లో ఈ సినిమా డిసప్పాయింట్ చేయదు. బ్రహ్మానందం గారికి థాంక్యూ. ఆయనతో ఈ వేదికను పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమాని రిలీజ్ చేస్తున్న దిల్ రాజు గారికి మనస్ఫూర్తిగా థాంక్ యూ' అన్నారు.

సప్తగిరి హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యుమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్‌గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (SVC) ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

## పెళ్లి కాని ప్రసాద్ ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే ఫన్ బ్లాస్ట్ లాంటి సినిమా



**ప్రెస్ మీట్‌లో హీరో సప్తగిరి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. 'పెళ్లికాని ప్రసాద్' సినిమా కోసం మాకు మేము ఒక ఎగ్జామ్ రాసుకున్నాం. నా మనస్సాక్షిగా 100% మంచి మార్కులు వేసుకున్నాను. ఈ సినిమాకి ఆడియన్స్ దగ్గర కూడా మంచి మార్కులు పడతాయని ఆశిస్తున్నాను. సినిమా చాలా బావొచ్చింది. మార్చి 21న మీరంతా సినిమా చూసి జెన్యూన్ గా రివ్యూ ఇస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ గా నటించిన ప్రియాంక శర్మ గారికి థాంక్యూ. అన్నపూర్ణమ్మ గారు ప్రమోదిని గారు మిగతా నటులంతా ఈ సినిమాలో చేసే హడావిడి తప్పకుండా మీకు కడుపుబ్బా నవ్విస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ మురళి గౌడ్ క్యారెక్టర్స్ లో ఒక సిన్సియారిటీ కనిపిస్తుంది. ఈ సినిమా మంచి ఫన్ బ్లాస్ట్ గా ఉంటుంది. నిర్మాతలు ఎక్కడ కూడా రాజీపడకుండా సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి ఆడియన్స్ అందరు కూడా గొప్పగా మాట్లాడే సినిమా తీశారు. మా సినిమా టీజర్ లాంచ్ చేసిన ప్రభాస్ అన్నకి థాంక్యూ సో మచ్. మా ట్రైలర్ ని విక్టరీ వెంకటేష్ గారి లాంచ్ చేశారు. ఈ సినిమా వెంట నిలబడ్డ అందరికీ థాంక్యూ సో మచ్. తప్పకుండా ఈ సినిమా ఆడియన్స్ అందరిని మెప్పిస్తుందని నమ్ముతున్నాను'అన్నారు.

**డైరెక్టర్ అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ...** మీడియా అందరికీ చాలా ధన్యవాదాలు. ఈ సినిమాకి పనిచేసిన టెక్నీషియన్స్, ఆర్టిస్టులు అందరికీ థాంక్యు. మా ప్రొడ్యూసర్ గారు లేకపోతే ఈ సినిమా లేదు. ఆయనకి చాలా థాంక్యూ. అందరూ మార్చ్ 21 థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు.

**ప్రొడ్యూసర్ కేవై బాబు మాట్లాడుతూ...** ఈ సినిమా కథ, కామెడీ చాలా బాగుంటుంది. ఫ్యామిలీ ఓరియెంటెడ్ మూవీ. మా టీజర్ రిలీజ్ చేసిన ప్రభాస్‌గారికి, ట్రైలర్ రిలీజ్ చేసిన వెంకటేష్‌గారికి, దిల్ రాజు శిరీష్‌గారికి, మారుతిగారికి సపోర్ట్ చేసిన అందరికీ థాంక్యు. మార్చి 21న సినిమా రిలీజ్ అవుతుంది. అందరూ తప్పకుండా వచ్చి చూడాలి' అని కోరారు

**హీరోయిన్ ప్రియాంక శర్మ మాట్లాడుతూ..** ట్రైలర్ చూసిన తర్వాత ఈ సినిమా ఎలా ఉండబోతుందో ఆడియన్స్‌కి ఒక ఐడియా వచ్చే ఉంటుంది. ఈ సినిమాని మేము నవ్వి నవ్వి షూట్ చేశాం. చాలా ఎంజాయ్ చేస్తారు'అన్నారు

**యాక్టర్ అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ..** అందరికీ హృదయపూర్వక నమస్కారాలు. ఈ సినిమా చాలా సరదాగా ఉంటుంది. కడుపుబ్బా నవ్వేలా ఉంటుంది. మార్చి 21న మేమంతా వస్తున్నాం. సినిమా చాలా హ్యూమరస్‌గా ఉంది. ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ సినిమా ఇది'అన్నారు.

**యాక్టర్ ప్రమోదిని మాట్లాడుతూ...** అందరికి నమస్కారం. ఈ సినిమా మార్చి 21న వస్తున్నాం అందర్నీ చాలా నవ్విస్తున్నాం నాకు ఇంట్లో ఈ సినిమా చాలా మంచి మైలేజ్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఈ సినిమాలో కామెడీ రోల్ ఈ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ అభిలాష్ రెడ్డికి థాంక్యూ అన్నపూర్ణమ్మగారితో కలిసి చేస్తున్న ఫస్ట్ సినిమా ఇది చాలా ఎంజాయ్ చేస్తూ చేసాం. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుంది.' అన్నారు.

# పెళ్లి కాని ప్రసాద్ ప్రేక్షకులని నవ్వించడానికి చేసిన సినిమా

**పెళ్ళికాని ప్రసాద్ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

సప్తగిరి ఎక్స్ ప్రెస్, సప్తగిరి ఎల్.ఎల్.బి, వజ్ర మకుట దర గోవిందా.. ఈ మూడు సినిమాలు కమర్షియల్ జోనర్ లో మెప్పించే చిత్రాలు చేశాను. ప్రజలు 100% ఆదరించారు. ఫన్ జోనర్ లో కామెడీకి మంచి స్కోప్ ఉండే ఒక క్యారెక్టర్ చేయాలనుకున్నాను. అలాంటి సమయంలో పెళ్లి కాని ప్రసాద్ కథ వచ్చింది. స్క్రిప్ట్ విన్నాను చాలా నచ్చింది. డైరెక్టర్ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నవ్వించాడు. అప్పుడే సినిమా డెఫినెట్ గా వర్కౌట్ అవుతుందని నమ్మకం వచ్చింది. చిన్నచిన్న డౌట్స్ ఉంటే మారుతి గారి వద్దకి తీసుకువెళ్లి వినిపించాము. ఆయన విని చాలా బాగుందని చెప్పి ఫస్ట్ కాపీ తో రమ్మని చెప్పారు. ఫస్ట్ కాఫీ తీసుకెళ్లి మారుతి గారి ఇంట్లోనే హెూమ్ థియేటర్ లో చూశాం .ఆయన సినిమా చూసి చాలా అప్రిషియేట్ చేశారు. సరైన దారిలో సినిమాని తీసుకెళ్లారని అభినందించారు. అలా మీ ముందుకు వస్తున్నాం.

**టైటిల్ సెలక్షన్ ఎవరిది?**

డైరెక్టర్‌గారిది. వెంకటేష్ గారి కెరీర్‌లో ఐకానిక్ క్యారెక్టర్ పెళ్లి కాని ప్రసాదు. ఈ కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆ టైటిల్ వెయిట్‌ని కాపాడేలా ఉంటుంది సినిమా. ఎంటర్టైన్మెంట్ చాలా అద్భుతంగా వర్కౌట్ అయింది

**ఎస్వీసీ రిలీజ్ గురించి ?**

అనిల్ అన్నకి థాంక్స్ చెప్తున్నాను. శిరీష్ సిగారు ఈ సినిమా చూసి మమ్మల్ని అభినందించారు. ఈ సినిమాని ఎస్విసిలో రిలీజ్ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. నా కెరియర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా యాక్టర్‌గా దిల్ రాజు గారి బ్యానర్ లోనే మొదలైంది. వాళ్ళు కంటెంట్ నచ్చితేనే సినిమాని రిలీజ్ చేస్తారు. మా సినిమా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రభాస్ గారు, వెంకటేష్ గారు, దిల్ రాజు గారు, శిరీష్ గారు, మారుతి అన్న, అనిల్ రావిపూడి అన్న అందరూ చాలా హెల్ప్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

**డైరెక్టర్ అభిలాష్ గురించి?**

అభిలాష్ చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. తను స్క్రిప్ట్ చెప్పినప్పుడే 70% డైలాగ్ వెర్షన్ తో చెప్పాడు. ఒక కమెడియన్ ని నవ్వించడం అంత ఈజీ కాదు. కానీ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఆ హ్యూమర్ స్క్రీన్ పైకి వచ్చింది ఖచ్చితంగా ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**ట్రైలర్ చూపించిన శాసనాల గ్రంథం గురించి చెప్పండి?**

ఇది చాలా ఫన్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్. శాసనాల గ్రంథంలో కట్నాల గురించి తాత ముత్తాతల నుంచి ఆ గ్రంథంలో పొందుపరిచి ఉంటారు. కట్నం తీసుకోవడంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఆ గ్రంథంలో ఉంటాయి. అందులో ఉన్న రూల్స్ ప్రకారం కట్నం వస్తేనే పెళ్లి జరుగుతుంది. ఈ విషయంలో ఫాదర్ సన్ కాన్ఫ్లిక్ట్ ఆసక్తికరంగా వుంటుంది.

**హీరోయిన్ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

హీరోని క్యారెక్టర్ ఇందులో చాలా డామినేటింగ్ ఉంటుంది. మా ఇద్దరి స్క్రీన్ స్పేషల్ ఈక్వల్ గా ఉంటుంది. తన ఫ్యామిలీ సైడ్ నుంచి ఇందులో చాలా మంచి హ్యూమర్ జనరేట్ అవుతుంది.

**ఈ సినిమాలో మెసేజ్ ఉంటుందా?**

లేదండి.ఇది కేవలం ప్రేక్షకులు నవ్వుకోవడానికి చేసిన సినిమా. సినిమాలో స్క్రీన్ ప్లే, సిచ్వేషనల్ కామెడీ చాలా అద్భుతంగా కుదిరింది. సినిమా ఫుల్ ఫన్ రైడ్ లా ఉంటుంది.

నిర్మాతలు సినిమాకి చాలా సపోర్ట్ చేశారు. పబ్లిసిటీని చాలా అద్భుతంగా చేశారు. మీడియా సపోర్ట్ కూడా చాలా బాగుంది. సినిమా కంటెంట్ పై మాకు పూర్తి నమ్మకం ఉంది. ఆడియన్స్ సినిమాని ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారని నమ్మకం ఉంది.

20న పెయిడ్ ప్రీమియర్స్ ఓపెన్ చేశాం. 70% సోల్డ్ అయ్యాయి. అది ఒక చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మ్యూజిక్ గురించి ?**

శేఖర్ చంద్ర మ్యూజిక్ ఇచ్చారు. రెండు పాత్రలు అద్భుతంగా వచ్చాయి. థియేటర్స్ లో చాలా ఎంజాయ్ చేస్తారు. బీజీఎం కూడా ఎక్స్ లెంట్ గా వుంటుంది.

**మిమ్మల్ని జూనియర్ పెళ్లికాని ప్రసాద్ అని పిలిచే ఛాన్స్ ఉందా?**

అలా జరిగితే చాలా ఆనందంగా ఉంటుంది. ఇప్పటికే కొంతమంది పెళ్లి కాని ప్రసాద్ అని పిలుస్తున్నారు. పబ్లిసిటీ బాగా రీచ్ అయింది. వెంకటేష్ గారు సీన్స్ చూసి కంటెంట్ చాలా పాజిటివ్ గా వుంది హిట్ కొట్టాలని బ్లెస్ చేశారు.

**హీరోగా చేస్తున్న ప్రాజెక్ట్స్ గురించి ?**

మంచి కథలు వున్నాయి. ఈ సినిమా రిలీజ్ తర్వాత కొత్త సినిమా వివరాలు చెబుతాను.

సప్తగిరి హెూల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యుమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (SVC) ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సప్తగిరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



# రాజ్ తరుణ్ పాంచ్ మినార్ నుంచి 'ఏం బతుకురా నాది' సాంగ్ రిలీజ్



యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'పాంచ్ మినార్'. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ %ఖూ% బ్యానర్‌పై మాధవి, %మీవీ% రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ సినిమా ఫస్ట్ సింగిల్ మిడిల్ క్లాస్ ఆంథమ్ 'ఏం బతుకురా నాది' సాంగ్ రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్‌ని క్యాచి ట్యూన్‌గా కంపోజ్ చేశారు. దినేష్ రుద్ర ఈ పాటని పాడిన స్టయిల్ ఎట్రాక్టివ్‌గా వుంది. హీరో క్యారెక్టర్‌ని ప్రజెంట్ చేస్తూ అనంత్ శ్రీరామ్ రాసిన లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సాంగ్‌లో రాజ్ తరుణ్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. అందరినీ కనెక్ట్ అయిన ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవివర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఆదిత్య జవ్వాది డీవోపీ కాగా ప్రవీణ్ పూడి ఎడిటర్. 'బేబీ' సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్.

నటీనటులు: రాజ్ తరుణ్, రాశి సింగ్,అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ, సుదర్శన్, కృష్ణ తేజ, నంద గోపాల్, ఎడ్విన్ లక్ష్మణ్ మీసాల, జీవా, అజీజ్ తదితరులు

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటిలది సూపర్ హిట్ కాంబినేషన్. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత వాళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న మూడో చిత్రం 'సారంగపాణి జాతకం'. ఇందులో ప్రియదర్శి హీరోగా నటించారు. వేసవిలో థియేటర్లలో వినోదాలు పంచేందుకు ఈ సినిమా సిద్ధమైంది. ఏప్రిల్ 18న ఈ సినిమాను విడుదల చేయనున్నారు.

# 'సారంగపాణి జాతకం' ఏప్రిల్ 18న విడుదల

'సారంగపాణి జాతకం'లో ప్రియదర్శి సరసన తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయికగా నటించారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్‌లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

'సారంగపాణి జాతకం' గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... "ఫస్ట్ కాపీతో సహా 'సారంగపాణి జాతకం' సినిమా రెడీ అయ్యింది. త్వరలో సెన్సార్ పూర్తి చేస్తాం. ఏప్రిల్ 18న థియేటర్లలోకి సినిమాను తీసుకొస్తున్నాం. వేసవిలో హాయిగా కుటుంబ సమేతంగా ఎంజాయ్ చేసే చిత్రమిది. మా దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. ఇటీవల విడుదలైన టీజర్ లో ప్రేక్షకులకు మా సారంగపాణి ప్రపంచం ఎలా ఉంటుందో పరిచయం చేశాం. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది" అని అన్నారు.



ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, 'వెన్నెల' కిశోర్, 'వైవా' హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, 'ఐమ్యాక్స్' వెంకట్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి మేకప్ చీఫ్: ఆర్.కె వ్యామజాల, కాస్ట్యూమ్ చీఫ్: ఎన్. మనోజ్ కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్స్: రాజేష్ కామర్సు – అశ్విన్, మార్కెటింగ్: టాక్ స్కూప్, పీఆర్వో: పులగం చిన్నారాయణ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: కె. రామాంజనేయులు (అంజి బాబు) – పి రషీద్ అహ్మద్ ఖాన్, కో డైరెక్టర్: కోట సురేష్ కుమార్, పాటలు: రామ జోగయ్య శాస్త్రి, స్టంట్స్: వెంకట్ – వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: పీజీ విందా, సంగీతం: వివేక్ సాగర్, లైన్ ప్రొడ్యూసర్: విద్య శివలెంక, సహ నిర్మాత: చింతా గోపాలకృష్ణా రెడ్డి, నిర్మాత: శివలెంక కృష్ణప్రసాద్, రచన – దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి.

## ఏప్రిల్ 4న విడుదల కాబోతున్న

# లైఫ్ లవ్ యువర్ ఫాదర్!

దివంగత లెజెండరీ సింగర్ %ఖ్రా% బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ SP చరణ్ చాలా ఏళ్ళ తర్వాత 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా %ఖ్రా% చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాకు సీనియర్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ కాపీ వచ్చింది. ఆ కాపీని చూసి సంతోషించిన మూవీ టీం మీడియాతో మాట్లాడారు.

**డైరెక్టర్ పవన్ కేతరాజు మాట్లాడుతూ..** "కొడుకు బాధ్యత తీర్చేందుకు తండ్రి పడే ఆరాటం, తండ్రి కోసం కొడుకు చేసే పోరాటం కథే ఈ సినిమా. ఈ కథ అంతా కాశీ బ్యాక్ డ్రాప్‌లో జరుగుతుంది. సినిమాలో శివతత్వాన్ని కూడా చూపించాం. హీరో తండ్రి పాత్రలో SP చరణ్‌గారు ఈ సినిమాకి చాలా ప్లస్ అయ్యారు. సినిమా విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉండబోతున్నాయి. ముఖ్యంగా మెలోడీ బ్రహ్మ మణిశర్మ గారి బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. క్లైమాక్స్ ఈ సినిమాకు హైలెట్ గా నిలుస్తుంది" అని తెలిపారు.

**నిర్మాత అన్నపరెడ్డి రామస్వామిరెడ్డి మాట్లాడుతూ..** "సినిమా చాలా బాగా వచ్చింది. సినిమాలో ఎక్కువ భాగం కాశీలోనే షూట్ చేసాం. ఈ సినిమాలో దైవత్వంతో పాటు తండ్రి కొడుకుల మధ్య ఉన్న బంధాన్ని కూడా చాలా బాగా చూపించబోతున్నాం. ఫస్ట్ కాపీ చూశాక RR చాలా అద్భుతంగా అనిపించింది. సినిమాపై మా నమ్మకం ఇంకా పెరిగింది. వెంటనే మణిశర్మగారిని సత్కరించడానికి వెళ్ళాం. RR బాగా కుదిరి నందుకు ఆయన కూడా చాలా సంతోషించారు. ఇక ఈ సినిమాను ఏప్రిల్ 4న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ఈ నెల 27న ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుతాం." అని తెలిపారు.

ఇక ఈ సినిమాకు డైలాగ్స్ నాగ మాధురి రాశారు. డీవోపిగా శ్యామ్‌కే నాయుడు, ఎడిటర్‌గా రామ కృష్ణ, ఆర్ట్ డైరెక్టర్‌గా చిడిపల్లి శంకర్, కొరియోగ్రాఫర్‌గా మొయిన్, ఫైట్ మాస్టర్‌గా కార్తీక్, పిఆర్‌ఓగా మధు వీఆర్ వ్యవహారించారు.




SRIDEVI MOVIES
Mohanakrishna Indraganti
సారంగపాణి జాతకం
Sivalenka Krishna Prasad
Vivek Sagar P G Vinda Marthand K Venkatesh Raveendar
Chinta Gopalakrishna Reddy Venkat Dinesh Ramajogayya Shastri
Kota Suresh Kumar Vidya Sivalenka Pulagam Chinnarayana
Anjibabu Rasheed
IN CINEMAS
18TH APRIL
WORKING TITLE
TALK SCOOP
ADITYA MUSIC

# రాబిన్‌హుడ్ సినిమా అద్భుతంగా వచ్చింది

## - భీమవరం SRKR ఇంజనీరింగ్ కాలేజ్ గ్రాండ్ ఈవెంట్‌లో హీరో నితిన్




**హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ భీమవరంలోని SRKR ఇంజనీరింగ్ కాలేజ్‌లో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు.**

**గ్రాండ్‌గా జరిగిన ఈవెంట్‌లో హీరో నితిన్ మాట్లాడుతూ..** హాయ్ SRKR. మార్చి 28న అందరికీ హాలీడే ఇవ్వాలని కాలేజ్ ప్రిన్సిపాల్‌గారిని కోరుతున్నాను(నవ్వుతూ). లేదంటే అందరూ మాస్ బంక్ కొట్టండి. మీ ఎనర్జీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఇది మా రవిగారు చదువుకున్న కాలేజ్. ఇక్కడికి రావడం చాలా హ్యాపీగా వుంది. అందరూ రాబిన్ వుడ్ సినిమా చూడండి. మిమ్మల్ని డిస్సాపాయింట్ చేయదు. అందరికీ ఆల్ ది బెస్ట్' అన్నారు. **హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ..** మార్చి 28న సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. చదువుకునే సమయంలో మంచి బ్రేక్ కోసం చూసే సినిమా ఇది. అందరికీ థాంక్ యూ' అన్నారు. **డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ..** మా సినిమా నుంచి వేర్ ఎవర్ యు గో, వన్ మోర్ టైం, అది దా సర్ ప్రైజ్ మూడు పాటలు రిలీజ్ అయ్యాయి. ఈ మూడు పాటల్లానే ప్రతి కాలేజ్‌లో మూడు రకాల స్టూడెంట్స్ వుంటారు. ఒకళ్ళు బాగా చదివి క్యాంపస్ ప్లేస్ మెంట్స్‌లో వేర్ ఎవర్ యు గో ఐ ఫాలో అన్నట్లుగా జాబ్స్ కొట్టేశారు. రెండో క్యాటగిరీ వన్ మోర్ టైం అంటూ బ్యాక్ లాగ్స్ రాస్తుంటారు. రవిగారులాగా మూడో క్యాటగిరీ. ఆయన ఇంజనీరింగ్ చదివి ఇండియాస్ బిగ్గెస్ట్ ప్రొడ్యూసర్ అయ్యారు. ఏది చేసిన హార్ట్ ఫుల్‌గా చేయండి. డెఫినెట్‌గా సక్సెస్ అవుతారు. రాబిన్ వుడ్ కూడా హార్ట్ ఫుల్‌గా చేశాం. సినిమా చూసి మమ్మల్ని బ్లెస్ చేయండి. థాంక్ యు' అన్నారు.

**ప్రొడ్యూసర్ వై రవిశంకర్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. నా క్లాస్ మేట్స్, టీచర్స్ అందరికీ థాంక్ యూ. రాబిన్ వుడ్ సినిమా అద్భుతంగా వచ్చింది. మార్చి 28న సినిమాకి వెళ్ళండి. చాలా ఎంజాయ్ చేశారు. నితిన్ గారికి, శ్రీలీల గారికి, డైరెక్టర్ వెంకీకి థాంక్ యూ' అన్నారు.

# డేవిడ్ వార్నర్

## ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్



**వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధంగా ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. ఈ చిత్రంలో ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఈ చిత్రం నుండి అతని ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్.**

డేవిడ్ వార్నర్ షార్ట్ హెయిర్ కట్ లో ట్రెండీ దుస్తులు ధరించి పోస్టర్ లో ఫుల్ స్వాగ్ తో ఆకట్టుకున్నారు. అతని చిరునవ్వు, కూల్ ఎక్స్ ప్రెషన్ ఎట్రాక్టివ్ గా వున్నాయి. స్పాట్లైట్ అతని మెరిసే ముఖాన్ని హైలైట్ చేస్తుంది. రాబిన్ హుడ్‌లో వార్నర్ పాత్ర అతిథి పాత్ర అయినప్పటికీ, అతని ప్రపంచ ప్రజాదరణ, మ్యాసివ్ సోషల్ మీడియా ఫాలోయింగ్ అతని ప్రజెన్స్ గ్రేట్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రంతో అతని అసోషియేషన్ భారీ సంఖ్యలో ప్రేక్షకులను అలరించనుంది.

నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించారు. కోటి ఎడిటర్‌గా, రాం కుమార్ ఆర్ట్ డైరెక్షన్ నిర్వర్తిస్తున్నారు.


ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను త్వరలో విడుదల చేయనున్నారు మేకర్స్. ఎక్సయిట్మెంట్ పెంచుతూ చిత్ర బృందం ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రమోషనల్ టూర్ లో చురుకుగా పాల్గొంటోంది.

# తెలుసు కదా హోలీ స్పెషల్ పోస్టర్ రిలీజ్

**స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అప్ కమింగ్ రొమాంటిక్ డ్రామా తెలుసు కదా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా పరిచయం అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఎమోషన్స్, కలర్స్, లైఫ్ సెలబ్రేషన్ గా ఉంటుందని హామీ ఇస్తోంది.**

హోలీ సందర్భంగా, పండుగ సారాంశాన్ని పర్ఫెక్ట్ గా చూపించే స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో సిద్ధు, రాశి, శ్రీనిధి అందరూ కలిసి పండుగను ఆనందంగా సెలబ్రేట్ చేసుకుంటూ కలర్ ఫుల్ గా కనిపించారు. సిద్ధు సాంప్రదాయ కుర్తా ధరించి కనిపించగా, రాశి, శ్రీనిధి చీరలలో చక్కదనం జోడించారు. వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. తెలుసు కదా కూడా పండుగలాగే ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని ఈ విజువల్ ప్రామిస్ చేస్తోంది.

ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. జ్ఞాన శేఖర్ బాబా సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, థమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటింగ్, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా పని చేస్తున్నారు. శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. 'తెలుసు కదా' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.



# మోగ్లీ 2025 బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్

**తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ గత నెలలో ప్రారంభమైంది.**


ఈ రోజు రోషన్ కనకాల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిర్మాతలు ఒక అద్భుతమైన కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇంటెన్స్ లుక్, మెడ గొలుసులా వేలాడుతున్న గద, చేతి చుట్టూ చుట్టబడిన వస్త్రం, అతని పాత్ర యొక్క వ్యక్తిత్వాన్ని ఎలివేట్ చేస్తుంది. మోగ్లీ 2025 లో అతని పాత్ర యొక్క యాక్షన్-ప్యాక్డ్ స్వభావాన్ని సూచిస్తోంది.

సినిమా గ్లింప్స్ రోషన్‌ను హై-ఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో చూపించింది. ఈ చిత్రంతో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్ గా అరంగేట్రం చేస్తున్నారు.

ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు.కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుండగా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫర్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు.

ప్రతిభావంతులైన తారాగణం, టెక్నికల్ టీంతో రూపొందుతున్న మోగ్లీ 2025 సినీ ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. మోగ్లీ 2025 ఈ సంవత్సరం చివర్లో విడుదల కానుంది.




PICTURES
RIYA SHIBU
PRESENTS
NVR CINEMA
TEASER
OUT NOW
CHIYAAN VIKRAM
వీర ధీర శూర
PART-2
AN S.U.ARUN KUMAR PICTURE
A GV PRAKASH KUMAR MUSICAL
IN CINEMAS WORLDWIDE
27 MAR 2025
VEERA DHEERA SOORA
think music
#KAALI
MYTHRI



సుశాంత్ అనుమోలు తన ప్రాజెక్టులతో చాలా సెలెక్టివ్‌గా ఉన్నారు. తన మైల్ స్టోన్ 10వ మూవీ #SA 10ని సుశాంత్ పుట్టినరోజు సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి పృథ్వీరాజ్ చిట్టేటి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సంజీవని క్రియేషన్స్ బ్యానర్‌పై వరుణ్ కుమార్, రాజ్ కుమార్ నిర్మిస్తున్నారు.

# సుశాంత్ #SA10 స్ట్రైకింగ్ పోస్టర్ ద్వారా అనౌన్స్‌మెంట్

ఈ సినిమా అనౌన్స్‌మెంట్‌ని స్ట్రైకింగ్ పోస్టర్ ద్వారా చేశారు. పోస్టర్‌లో సుశాంత్ రెండు డిఫరెంట్ లుక్‌లలో ఆసక్తిని పెంచారు. పోస్టర్ పై భాగంలో అతను స్టైలిష్, ఇంటెన్స్ అవతార్‌లో కనిపించారు. నేలపై పుర్రెలతో చుట్టుముట్టబడి, పిల్లి అతనిని చూడటం టెర్రిఫిక్‌గా వుంది. దీనికి డిఫరెంట్‌గా పోస్టర్ దిగువ బాగం వుంది. ఇది హీరో క్యారెక్టర్ మరో కోణాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఇక్కడ సుశాంత్ ఎమోషనల్ గా గర్జిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇది అతను పోషించే పాత్ర వెర్సటైల్ నేచర్‌ని సూచిస్తుంది. పోస్టర్ సూచించినట్లుగా, #SA10 సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్, దీనిలో సుశాంత్ ఎక్సర్సిస్ట్ పాత్రను పోషిస్తాన్నారు. ఇది తెలుగులో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్. ఈ పాత్ర కోసం సుశాంత్ మేకోవర్ పోస్టర్‌లో స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ చిత్రానికి అనిరుధ్ కృష్ణమూర్తి స్క్రీన్‌ప్లే రాయడంతో పాటు, దర్శకుడు పృథ్వీరాజ్ చిట్టేటితో కలిసి డైలాగ్స్ అందించారు. వైవిబి శివ సాగర్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. ఆశిష్ తేజ పులాల ఆర్ట్ డైరెక్టర్. సినిమా గురించి మరిన్ని ఆసక్తిరమైన వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.



# 'చౌర్య పాఠం' నుంచి టెర్రిఫయింగ్ వైబ్ 'ఆడ పిశాచం' సాంగ్ రిలీజ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు.

నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ టెర్రిఫయింగ్ నెంబర్ ఆడ పిశాచం సాంగ్ ని రిలీజ్ చేశారు.

దావ్‌జాంద్ ఈ సాంగ్ ఎనర్జిటిక్ వైబ్ అండ్ బీట్స్ తో క్యాచిగా కంపోజ్ చేశారు. ఆంథోనీ దాసన్ సాంగ్ ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. భాస్కరభట్ల రవికుమార్ రాసిన లిరిక్స్ ఫన్ ఫుల్ గా వున్నాయి. ఈ సాంగ్ లో లీడ్ కాస్ట్ ప్రజెన్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహిస్తున్నారు. దావ్‌జాంద్ మ్యూజిక్ అందిస్తున్నారు. హనుమాన్ ఫేమ్ శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఉతుర ఎడిటర్.

సమ్మర్ లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్ గా 'చౌర్య పాఠం' ఏప్రిల్ 18న థియేటర్లలోకి రాబోతోంది.

# కాలమేగా కరిగింది మీ ఆదరణ పొందుతుంది

## - ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు శింగర మోహన్



**వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో**

**ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ -** "కాలమేగా కరిగింది" తెలుగుదనం ఉన్న మంచి సినిమా. అంతా కొత్త వాళ్లే ఈ సినిమా చేసినా అనుభవం ఉన్నవారిలా క్వాలిటీ సినిమా రూపొందించారు. పాటలు చాలా బాగున్నాయి. మా ఆదిత్య నుంచి వీలైనంతగా ఈ సినిమాకు సపోర్ట్ చేస్తున్నాం. అన్నారు.

**డీవోపీ వినీతి పబ్బతి మాట్లాడుతూ -** చిన్న చిత్రాలకు ఎదురయ్యే ఇబ్బందులు మా "కాలమేగా కరిగింది" సినిమాకు కూడా చూశాం. అవన్నీ దాటుకుని ఇప్పుడు మూవీని రిలీజ్‌కు తీసుకొస్తున్నాం. మా టీమ్‌లో దాదాపు అందరం స్నేహితులమే. మా సినిమాను థియేటర్స్‌లో చూసి మీ రెస్పాన్స్ తెలియజేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

**ప్రొడ్యూసర్ మరే శివశంకర్ మాట్లాడుతూ -** "కాలమేగా కరిగింది" సినిమాకు సపోర్ట్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్‌గారికి, ఆనంద్ దేవరకొండ అన్నకు థ్యాంక్స్. ఆదిత్య మ్యూజిక్ మా పాటలు బాగా రీచ్ అయ్యేలా సపోర్ట్ చేసింది. అచ్చ తెలుగులో చేసిన స్వచ్ఛమైన ప్రేమ కథ ఇది. మీరంతా మా మూవీని ఈ నెల 21న థియేటర్స్ లో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.


**యాక్టర్ అశ్వత్ మాట్లాడుతూ -** "కాలమేగా కరిగింది" సినిమాలో హీరో ఫ్రెండ్ దిలీప్ క్యారెక్టర్‌లో నటించాను. అందరం కొత్త వాళ్లం ఈ సినిమా చేశాం. మా ట్రైలర్, టీజర్‌కు మీరు ఎంత మంచి రెస్పాన్స్ ఇచ్చారో సినిమాను కూడా థియేటర్స్‌లో చూసి అదే ఆదరణ చూపిస్తారని కోరుకుంటున్నాం. అన్నారు.

**హీరో అరవింద్ ముదిగొండ మాట్లాడుతూ -** ఈ సినిమా మా అందరికీ నాలుగేళ్ల కల. డైరెక్టర్ శింగర మోహన్ అన్నీ తానై ఈ సినిమా రూపొందించాడు. ఈ చిత్రంలో ప్రతి పాత్ర కవితాత్మకంగా మాట్లాడుతుంది. ప్రతి ఫ్రేమ్ ఒక స్టోరీ చెబుతుంది. శింగర మోహన్ పేరు గుర్తుపెట్టుకోండి మళ్లీ మళ్లీ వింటారు. ఈ సినిమా షూటింగ్ టైమ్‌లో నాకు మంచి ఫ్రెండ్ అయ్యాడు మోహన్. గుడప్పన్‌గారు గుర్తుండిపోయే మ్యూజిక్ ఇచ్చారు. ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన చిత్రమిది. మీరంతా ఈ నెల 21న థియేటర్స్ లో మా "కాలమేగా కరిగింది" సినిమాను చూసి సపోర్ట్ చేయండి. అన్నారు

**హీరో వినయ్ కుమార్ మాట్లాడుతూ-**"కాలమేగా కరిగింది" ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. కలహాలే లేని ప్రేమ కథగా ఆకట్టుకుంటుంది. మా సినిమాను గౌతమ్ వాసుదేవ్ మీనన్ గారు సపోర్ట్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేను. జీవితంలో మనం సాధిస్తామని నమ్మేవారు ఎంత ముఖ్యమో, మనం ఏమీ చేయలేం అని నిరుత్సాహపరిచేవాళ్లు కూడా అంతే ముఖ్యం. నిరుత్సాహపరిచే వాళ్లు లేకుంటే మనలో సాధించాలనే పట్టుదల ఉండదు. ఈ సినిమాకు పనిచేసిన టీమ్ అందరికీ థ్యాంక్స్. చిన్న చిత్రాలకు ఉండే ఇబ్బందులన్నీ పడ్డాం. మా మూవీని రిలీజ్ వరకు తీసుకురావడమే సక్సెస్‌గా భావిస్తున్నాం. మా మూవీని థియేటర్స్‌లో తప్పకుండా చూడాలని కోరుకుంటున్నా. అన్నారు.

**డైరెక్టర్ శింగర మోహన్ మాట్లాడుతూ -** మూడేళ్ల కిందట మార్చి 21న "కాలమేగా కరిగింది" సినిమా స్క్రిప్ట్ చేశాను. ఈ మార్చి 21న మా మూవీ రిలీజ్‌కు వస్తోంది. ఈ మూడేళ్ల ఎక్స్‌పీరియన్స్‌ను మాటల్లో చెప్పలేను. మోస్ట్ పొయెటిక్ లవ్‌స్టోరీ మా సినిమా అని చెప్పేందుకు గర్వంగా ఉంది. మా మూవీ ట్రైలర్ లాంఛ్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ గారికి థ్యాంక్స్. ఆయన ప్రశంసలు మా సినిమాకు దక్కడం సంతోషంగా ఉంది. మా సినిమా పొయెటిక్‌గా ఉంటుంది. ఈ కథను తన మ్యూజిక్‌తో మరింత బ్యూటిఫుల్‌గా తయారుచేశారు మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్‌గారు. "కాలమేగా కరిగింది" సినిమా నుంచి రిలీజ్ చేసిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ బాగున్నాయి అంటే అందుకు గుడప్పన్ గారి మ్యూజిక్ వన్ ఆఫ్ ది రీజన్. మా పాటలని శ్రోతల దగ్గరకు తీసుకెళ్లిన ఆదిత్య మ్యూజిక్ వారికి థ్యాంక్స్. డీవోపీ వినీత్ మా సినిమాకు కళ్లలా పనిచేశాడు. తన కెమెరాతో సినిమాను అందంగా చూపించాడు. ఎడిటర్ యోగేష్ ఎన్ని వెర్షన్స్ అయినా చేసి ఇచ్చాడు. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ ముందు థియేటర్స్‌లో ఈ సినిమాను ఎలా ఎంగేజ్ చేస్తారు అని అన్నవాళ్లే.. ఫైనల్ కాపీచూసి ఈ సినిమాను థియేటర్స్‌లోనే ఎంజాయ్ చేయాలి అన్నారు. అన్నారు.


SANJEEVANI CREATIONS
SUSHANTH'S
#SA10
DIRECTOR
PRITHVIRAJ CHITTETI
PRODUCERS
VARUN KUMAR | RAJ KUMAR
DOP YVB SHIVA SAGAR  WRITER ANIRUDH KRISHNA MURTHY  ART ASHISH TEJA PULALA  COSTUME DESIGNER SUMAIAH TABASSUM
EXECUTIVE PRODUCER BABU REDDY  PUBLICITY DESIGNER DHANI AELAY  PRO VAMSI SHEKAR  MARKETING HAASHTAG MEDIA
design dhaniAELAY




**RNI No.APTEL / 2001/4894,** Chitranjali Telugu Film Weekly, Edited - Printed & Published by Aedula Jayapraksh, # 3, Filmnagar Co-operative Housing Society Complex, Film Nagar, **Hyd-500096.**